ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, మే 16, 2026 | సంపుటి - 22 | సంచిక 227 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

పరువు నష్టం కలిగించేలా

## వార్తల ప్రసారం

### సిటీసివిల్ కోర్టును ఆశ్రయించిన బండి సంజయ్



**హైదరాబాద్,(నినాదం):** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. తనపై మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్‌లో పరువు నష్టం కలిగించేలా వార్తలు ప్రసారం చేస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు.

2

గోప్యతకు భంగం కలిగించడంపై

## పోలీసుల కేసులు

- సోషల్ మీడియాలో బాధిత బాలిక వివరాల ప్రచారం
- బండి భగీరథ పోక్సో కేసులో

**హైదరాబాద్,మే15(నినాదం):** బండి భగీరథ్ పోక్సో కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో బాధిత బాలిక, ఆమె తల్లిదండ్రుల ఫోటోలు, వీడియోలు వైరల్ చేసిన సోషల్ మీడియా నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లోని కొన్ని ఛానళ్లు బాధిత కుటుంబం వివరాలు బహిర్గతమయ్యేలా ఫోటోలు, వీడియోలు ప్రసారం చేశాయి.



## పెట్రో, డీజిల్ ధరల పెంపు

### లీటర్‌పై కనీసంగా రూ.3 అదనం..



- ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం
- పెంపుపై భగ్గుమన్న కాంగ్రెస్
- ఇక సైకిలే దిక్కన్న అఖిలేశ్ యాదవ్

2

**న్యూఢిల్లీ,మే15(నినాదం):** ఊహించినట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి.



## కేరళకు ముందస్తుగానే నైరుతి రాక

- 26న కేరళ తీరాన్ని తాకుతాయన్న ఐఎండి
- చిరుజల్లులతో నగరవాసులకు ఉపశమనం

2

**న్యూఢిల్లీ,మే15(నినాదం):** ఈయేడు రుతుపవనాలు కాస్తా ముందుగానే రానున్నాయి. ఈ మేరకు దేశ ప్రజలకు వాతావరణ విభాగంచల్లని కబురు వినిపించింది. దేశ వ్యవసాయ ఆధారిత ఆర్థికవ్యవస్థకు జీవనాడి అయిన నైరుతి రుతుపవనాలు మే 26న కేరళను తాకనున్నాయి.

## జూన్ 21న నీట్ పరీక్ష

### కొత్త షెడ్యూల్ విడుదల చేసిన ఎన్‌టిఏ




- వచ్చే ఏడాది ఆన్‌లైన్ పరీక్ష
- లీకేజీని అరికట్టేందుకు చర్యలు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

### గతేడాదీ నీట్ ప్రశ్నపత్రం లీక్

- లీక్ పేపర్లతో ప్రభుత్వ వైద్య కళాశాల్లో సీట్లు
- టెన్త్, ఇంటర్‌లో అత్తెసరు మార్కులు వచ్చినా నీట్‌లో హవా
- గతేడాది లీక్ ఆనవాళ్లపై దృష్టి సారించిన సిబిఐ




వివరాలు 6

**న్యూఢిల్లీ,మే15(నినాదం):** ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో రద్దయిన నీట్ యూజీ 2026 పరీక్షను మళ్లీ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారైంది. జూన్ 21న, ఆదివారం ఈ పరీక్ష జరగనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ మేరకు ఎన్‌టీఏ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రీఎగ్జామ్‌కు సంబంధించి అధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని విద్యార్థులను ఎన్‌టీఏ కోరింది. హాల్‌టికెట్, ఇతరత్రా వివరాలను త్వరలోనే వెల్లడించనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడారు. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని వెల్లడించారు.



## త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం



- గ్లోబల్ ఎక్స్ పోర్ట్స్ హబ్‌గా తెలంగాణ
- ఇంజనీరింగ్ ఎగుమతుల వృద్ధిలో కీలకంగా రాష్ట్రం
- టెక్నాలజీ, మ్యానుఫ్యాక్చరింగ్ ఎకో సిస్టం అనుసంధానంపై ప్రత్యేక దృష్టి
- "ఈఈపీసీ ఇండియా సదరన్ రీజియన్ అవార్డ్స్ ఫర్ ఎక్స్ పోర్ట్" కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్ బ్యూరో, మే 15 (నినాదం):** ఇంజనీరింగ్ ఎగుమతుల్లో తెలంగాణ అద్భుత ప్రగతి సాధిస్తోందని, రాష్ట్రాన్ని గ్లోబల్ ఎక్స్ పోర్ట్స్ హబ్‌గా మార్చేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇండస్ట్రియల్ పార్కులు, ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు, లాజిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, స్కిల్లింగ్ ఎకో సిస్టం, ఇన్నోవేషన్ నెట్ వర్క్స్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు. శుక్రవారం బేగంపేట్ ఐటీసీ కాకతీయలో నిర్వహించిన "48వ ఈఈపీసీ ఇండియా సదరన్ రీజియన్ అవార్డ్స్ ఫర్ ఎక్స్ పోర్ట్" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తరువాయి 2లో..

### ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రంగా తెలంగాణ

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు రావాలి
- మంత్రి దామోదర్ రాజనర్సింహ
- జహీరాబాద్‌లో కెజేఎస్ ఇండియా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్–II కు శంకుస్థాపనచేసిన మంత్రులు
- రూ.650 కోట్ల పెట్టుబడితో భారీ పరిశ్రమ

*సంగారెడ్డి, (నినాదం): తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ కోసం తాము పనిచేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. మంత్రి శ్రీధర్ బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తో కలిసి సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తోగారపల్లి గ్రామ శివారులో కే జేఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్–II కు శుక్రవారం శంకుస్థాపన చేశారు.*

వివరాలు 12లో..



## నిర్లక్ష్యం వహించిన ముగ్గురు పోలీస్ అధికారుల సస్పెన్షన్

### ఆర్జీకర్ మెడికల్ కాలేజీ అత్యాచార కేసులో..

2

**కోల్‌కతా, నినాదం:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిన ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో విద్యార్థిని అత్యాచారం, హత్య కేసులో విధినిర్వహణల్లో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు అధికారులపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి వేటు వేశారు. ఆ ముగ్గురినీ సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు.

## ప్రధాని పొదుపు సూత్రంలో సుప్రీం

### వారానికి రెండ్రోజులు వర్చువల్ విచారణ

**న్యూఢిల్లీ,మే15(నినాదం):** పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఇంధనం వాడకాన్ని తగ్గించుకోవాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టు కూడా పొదుపు చర్యలు చేపట్టింది. వారానికి రెండు రోజులు సోమ, శుక్రవారం పూర్తి స్థాయిలో వర్చువల్ విధానంలో విచారణ జరపాలని నిర్ణయించింది. అంతేకాదు, మంగళవారం నుంచి గురువారం వరకు హైబ్రిడ్ విధానంలో విచారణ చేపడతామని, కక్షిదారులు వీలును బట్టి ఎలాగైనా పాల్గొనవచ్చని పేర్కొంది. ఈ మేరకు సుప్రీం కోర్టు రిజిస్ట్రీ సర్క్యులర్ జారీ చేసింది. కొత్త ఏర్పాట్ల ప్రకారం.. ఇంధనం పొదుపులో



2



## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

- బ్రిడ్జిపై నుంచి అదుపుతప్పి కిందపడ్డ ట్రాక్టర్
- ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం

2

**బెంగళూరు, నినాదం:** కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మునీరాబాద్ సమీపంలో బ్రిడ్జిపై వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి కిందపడటంతో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడగా, వారిలో 10 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## 2034 వరకు నేనే సీఎం

- ఆ తరవాత జాతీయ రాజకీయాల్లోకి వెళతా
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా
- రాహుల్ తరవాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా
- సిఎం రేవంత్ రెడ్డి మరోమార్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,మే15(నినాదం):** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2034లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానని చెప్పారు. అప్పటి వరకు తానే సీఎంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ తర్వాతి స్థానంలో ఉంటానని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ఆయనకు ప్రధాని కావాలనే కోరిక 2లో..



పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్


## పూర్తి చేయాల్సిందే

- ఆందోళనలకు సిద్ధం అవుతున్న బిఆర్ఎస్ నేతలు
- నర్లపూర్ నుంచి ఉదండాపూర్ వరకు పాదయాత్ర
- మాజీమంత్రి శ్రీనివాస గౌడ్ వెల్లడి

**మహబూబ్‌నగర్, నినాదం:** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బీఆరఎస్ నాయకులు పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రైతాంగాన్ని, 2లో..

## బాబాయే కీచకుడయ్యాడు

- ఇంటికి చ్చిన బాలికపై పలుమార్లు అత్యాచారం
- కేసు నమోదు చేసిన పోలీసులు..
- నిందితుడి కోసం గాలింపు



వివరాలు 2లో..



యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ

## గేమ్ ఛేంజర్

- రక్షణ రంగంలో భారత్ స్వావలంబన దిశగా పురోగతి
- పుట్టపర్తి పర్యటనలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్

2

## దేశం గర్వించేలా పుట్టపర్తి అభివృద్ధి

- రాయలసీమ ఒకప్పుడు డ్రాట్ జోన్
- ఇప్పుడు గ్రోత్ జోన్‌గా మారింది
- జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 600 కిలోల బంగారం ఉత్పత్తి
- అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- దేశ అభివృద్ధికి ఇక ఎపి కీలక భూమి : ఏపీ సీఎం చంద్రబాబు

# గ్లోబల్ ఎక్స్ పోర్ట్స్ హబ్‌గా తెలంగాణ

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 2024–25లో భారత్ నుంచి ఇంజనీరింగ్ ఎగుమతులు రికార్డు స్థాయిలో 116.67 బిలియన్ డాలర్లు దాటాయన్నారు. ఇది మొత్తం మర్చండైజ్ ఎగుమతుల్లో 27 శాతానికి చేరుకోవడం మన ఆర్థిక వ్యవస్థ పరిణతికి నిదర్శనమన్నారు. దేశ ఇంజనీరింగ్ ఎగుమతుల వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఈవీ మొబిలిటీ తదితర రంగాల్లో జాతీయ స్థాయిలో మన వాటా రోజురోజుకీ పెరుగుతోందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ఇంజనీరింగ్ ఎగుమతులు 7.5 బిలియన్ డాలర్లకు చేరుకోవడం ఇక్కడి పారిశ్రామికాభివృద్ధికి నిదర్శనమన్నారు. గతంలో మ్యానుఫ్యాక్చరింగ్, టెక్నాలజీ వేర్వేరు అని, ఇప్పుడు మాత్రం ఆ రెండింటిని అనుసంధానిస్తేనే గ్లోబల్ సప్లై చైన్ లో కీలక పాత్ర పోషించగలమన్నారు. ఆ దిశగా "మేడ్ ఇన్ తెలంగాణ" బ్రాండ్ ను మరింత విశ్వవ్యాప్తం చేసేలా ఏఐ, ఆటోమేషన్, రోబోటిక్స్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ తో కూడిన ఎకో సిస్టమ్ ను అందుబాటులోకి తెచ్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఎక్స్ పోర్ట్ రంగానికి అవసరమైన "రెడీ టూ వర్క్ ఫోర్స్"ను అందించే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని సంబంధిత దిగ్గజ పారిశ్రామికవేత్తలను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానించారు. హైదరాబాద్ లో ఈఈపీసీ ప్రాంతీయ కార్యాలయాన్ని పునః ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నీతి ఆయోగ్ మాజీ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, ఈఈపీసీ ఇండియా ప్రతినిధులు పంకజ్ చాడ, రామన్ రఘు, శశి లూయిస్ తదితరులు పాల్గొన్నారు.



# 2034 వరకు నేనే సీఎం



లేదని.. ఆ పదవికి పోటీ పడాలని తాను ఒప్పించానని రేవంత్ చెప్పారు. గాంధీ కుటుంబానికి దేశం పట్ల విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు.. పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని గుర్తుచేశారు.. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని...కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్టం చేశారు. వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గి పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని ఒప్పిస్తామని తెలిపారు. ఇండియా కూటమి తరుపున ఒక పాలసీ డాక్యుమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారని చెప్పుకొచ్చారు.. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఈ ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ప్రధాని పొదుపు సూత్రంలో సుప్రీం

భాగంగా న్యాయమూర్తులు కూడా కార్ పూలింగ్ ను ప్రోత్సహించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సుప్రీం కోర్టు వెల్లడించింది. రోజువారీ కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవడంతో పాటు ప్రతి రిజిస్ట్రీ లేదా సెక్షన్‌లోని 50 శాతం సిబ్బందికి వారానికి గరిష్ఠంగా రెండు రోజులు వర్క్`ఫ్రం`హోమ్‌కు అనుమతించాలని సూచించింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతుండటంతో ఇంధనాన్ని పొదుపుగా వినియోగించుకోవాలని, అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు ముఖ్యమంత్రులు, ప్రముఖులు భద్రతా శ్రేణిలో వాహనాలను తగ్గించుకుంటున్నారు.

## బాబాయే కీచకుడయ్యాడు

**తిరుపతి, నినాదం:**

కాపాడాల్సిన బాబాయే కీచకుడయ్యాడు. కన్న బిడ్డలా చూసుకోవాల్సిన బాలికపై కామంతో కన్నేశాడు. పర్సనల్ ఫోటోలను అడ్డుపెట్టుకుని.. సోషల్ మీడియాలో షేర్ చేస్తానంటూ బ్లాక్‌మెయిల్ చేసి దారుణానికి ఒడిగట్టాడు. తిరుపతిలో జరిగిన ఈ ఘోరం బాధితురాలి తల్లి ఫిర్యాదుతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌లోని జగద్గిరి గుట్ట పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. కేసును తిరుపతి ఈస్ట్ పీఎస్‌కు బదిలీ చేశారు. నిందితుడు రామమూర్తిపై అత్యాచారంతో పాటు ఫోక్సో చట్టం కింద పోలీసులు వేట మొదలు పెట్టారు. సెలవులకని తన ఇంటికి వచ్చిన కూతురు వరుస అయ్యే బాలికపై కన్నేసి కామాంధుడిలా ప్రవర్తించాడు. హైదరాబాద్ కుత్బుల్లాపూర్ పరిధిలోని ప్రాంతానికి చెందిన 16 ఏళ్ల బాలిక ఇంటర్ చదువుతోంది. ఏప్రిల్ నెలలో వేసవి సెలవుల కోసం తిరుపతిలోని తన చిన్నమ్మ ఇంటికి వెళ్ళింది. అక్కడ పిన్ని భర్త రామమూర్తి బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడం మొదలుపెట్టాడు. ఆమె ఫోన్లో ఉన్న కొన్ని వ్యక్తిగత ఫోటోలను చూసిన నిందితుడు.. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించాడు. ఈ ఫోటోలను అడ్డుపెట్టుకుని భయపెడుతూ బాధితురాలిపై రామమూర్తి పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. ఇంటికి వెళ్ళిపోయినా ఫోటోలతో బ్లాక్‌మెయిల్ చేయడం మానలేదు. పరీక్షలు రాసేందుకు హైదరాబాద్ వచ్చిన బాలిక మానసికంగా కృంగిపోవడాన్ని గమనించిన తల్లి.. నిలదీయగా అసలు విషయం బయటపడింది. బాబాయే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని తెలిసి తల్లి షాక్ తిన్నది. వెంటనే జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు ఘటనా స్థలం తిరుపతి కావడంతో 'జీరో ఎఫఐఆర' నమోదు చేశారు. అనంతరం కేసును తిరుపతి ఈస్ట్ పీఎస్‌కు బదిలీ చేశారు. తిరుపతి పోలీసులు నిందితుడు రామమూర్తిపై కఠిన సెక్షన్లు నమోదు చేశారు. బాధితురాలి శరీరంపై గాయాలు ఉండటంతో ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉండగా.. పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు.

# పెట్రో, డీజిల్ ధరల పెంపు



అయినప్పటికీ.. ప్రభుత్వరంగ చమరు కంపెనీలు దాదాపు 11 వారాల పాటు ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. అయితే, అవి తీవ్ర ఆర్థికఒత్తిళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. లీటరుకు రూ.3 పెంచి వాహనదారులపై కొంత భారాన్ని మోపాయి. 2022 ఏప్రిల్ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు మారలేదు. అయితే, లోక్‌సభ ఎన్నికలకు ముందు 2024 మార్చిలో లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయి. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన ధరలు పెరుగుతాయంటూ ఇటీవల పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే, సరిపడా నిల్వలు ఉన్నాయంటూ కేంద్రం వాటిని ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతూ వచ్చింది. ఈ క్రమంలో ధరలు పెంచడం గమనార్హం. కాగా.. ఈ ప్రకటనలకు ముందే ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందనే వార్తలు దేశంలోని వాహనదారులను ఆందోళనకు గురిచేశాయి. దీంతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. ఈ క్రమంలో కొన్ని బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. సీఎన్‌జీ వాహనదారులకు కూడా గ్యాస్ కంపెనీలు షాకిచ్చాయి. కిలో సీఎన్‌జీని రూ.2 చొప్పున పెంచాయి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ3.29, డీజిల్‌పై రూ.3.14, తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ఆయిల్ కంపెనీలు పెంచాయి. పెట్రోల్ ధరలు: ఢిల్లీలో రూ.97.77, కోల్‌కతాలో 108.74, ముంబయిలో 106.68 , చెన్నైలో 103.67 (?2.83)గా ఉండనున్నాయి. ఇక డీజిల్ ధరలు: ఢిల్లీలో 90.67, కోల్‌కతాలో 95.13, ముంబయి 93.14, చెన్నైలో 95.25గా ఉండనున్నాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమాసియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ.3.29, డీజిల్‌పై రూ.3.14పై పెంచాయి. తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ధరలు పెంచాయి.

**ధరల పెంపుపై భగ్గుమన్న కాంగ్రెస్**

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను లీటర్‌కు రూ.3 చొప్పున పెంచుతూ ఆయిల్ కంపెనీలు కీలక నిర్ణయం తీసుకోవడంపై ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీపై కాంగ్రెస్ ఘాటు విమర్శలు చేసింది. 'ద్రవ్యోల్బణ వ్యక్తి మోదీ. ఈరోజు మరోసారి ప్రజలపై కొరడా ఝుళిపించారు' అంటూ కాంగ్రెస్ తన అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు చేసింది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరల పెంపును ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికలకు ముడిపెట్టింది. ఎన్నికలు ముగిసిన వెంటనే మోదీ తన వసూళ్లు ప్రారంభించారంటూ ఆరోపించింది. ఎన్నికల తర్వాత ఇంధన ధరలు పెరుగుతాయన్నది ఊహించినదే అంటూ తృణమూల్ కాంగ్రెస్ దుయ్యబట్టింది. ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్‌పై విలువ ఆధారిత పన్ను తగ్గిస్తుందా అంటూ పశ్చిమబెంగాల్‌లో కొత్తగా కొలువుదీరిన భాజపా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేంద్రం ఇంధన ధరలు పెంచడంపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ వ్యంగ్యంగా స్పందించారు. 'వి రు ముందుకు సాగాలంటే.. సైకిల్ ఒక్కటే ఆప్షన' అని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. దీనికి సైకిల్ తొక్కుతూ ఉన్న క్యారికేచర్‌ను పంచుకున్నారు. 'సైకిల్ పైనే ప్రయాణం కొనసాగిస్తామని ఇదివరకే చెప్పాం' అని దానికి ఆయన క్యాప్షన్ పెట్టారు. కాగా.. సమాజ్‌వాదీ పార్టీ గుర్తు సైకిల్ కావడం గమనార్హం. ఇక, పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. దీంతో ప్రభుత్వరంగ చమురు కంపెనీలపై ఆర్థిక ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. ఈక్రమంలోనే లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి.

# పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయాల్సిందే



జిల్లా ప్రజలను ఆదుకోవాలనే సంకల్పంతో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో శుక్రవారం బీఆరఎస్ నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. మహబూబ్ నగర్ జిల్లా అత్యధికంగా వలస పోయిన జిల్లా. సాగునీరు ఇస్తే వలసలు తగ్గుతాయాని భావించి బీఆరఎస్ హయాంలో పాలమూరు ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేసి 90 శాతం పనులు పూర్తి చేశాం. పది శాతం పనులు పూర్తి చేస్తే రైతులకు సాగునీరు అందుతుంది. కానీ ఇప్పటికి మోటార్లు ఆన్ చేయడం లేదు. పాలమూరు ప్రాజెక్ట్ పూర్తి చేయాలని నర్లపూర్ నుంచి ఉదండాపూర్ వరకు పాదయాత్ర చేసి ప్రభుత్వం మెడలు వంచుతామని వెల్లడించారు. కేసీఆర్‌ను కలిసి పాదయాత్ర పై చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామని, జూన్ నెలలోనే పాదయాత్ర ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, అంజయ్య యాదవ్, మర్రి జనార్ధన్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, బీఆరఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, వాణి దేవి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఆంజనేయులు గౌడ్, వాల్య నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, ఇంతియాజ్, బీఆరఎస్ గద్వాల ఇన్‌ఛార్జ్ హనుమంతు నాయుడు తదితరులు పాల్గొన్నారు.పాలమూరు వ్యక్తి ముఖ్యమంత్రి అయి జిల్లాకు ఏమైనా చేస్తారని ఎక్కువ మంది ఓట్లు వేశారు. కానీ ఇప్పుడు పాశ్చతాపం పడుతున్నారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. పాలమమూరు ప్రాజెక్ట్ ద్వారా ఉమ్మడి జిల్లాలో 10 లక్షల ఎకరాలకు సాగునిరు ఇచ్చే అవకాశం ఉందని వివరించారు. ప్రాజెక్ట్ ను సందర్శించి పనులు పూర్తి చేసేందుకు పాలకులు దృష్టి పెట్టాలని సూచించారు. కాళేశ్వరం తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా మంత్రులకు ప్రాజెక్టులపై అవగాహన లేదని దుయ్యబట్టారు. పాలమూరు ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి సవి క్షా చేయాలని, ప్రతిపక్ష పార్టీ నాయకుల అభిప్రాయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వడ్లు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని విస్మరించిందని, ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. పండించిన పంట కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆరోపించారు. పాలమూరు ప్రాజెక్ట్ ద కనీసం రివ్యూ చేయక పోవడం దురదృష్టకరమని అన్నారు. కాంగ్రెస్ నాయకులు కేసులు వేసి ప్రాజెక్ట్ ఆపాలని చూసినా 90 శాతం పనులు పూర్తి చేసి ఒక పంపును కేసీఆర్ ప్రారంభించారని పేర్కొన్నారు. బీఆరఎస్ తిరిగి అధికారం లోకి వచ్చి ఉంటే 5 నెలల్లోనే పాలమూరును పూర్తి చేసే వాళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసి ఉంటే రిజర్వాయర్లు నింపుకునేందుకు అవకాశం ఉండేదని, పాలమూరు ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు.

# యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్

**పుట్టపర్తి,మే15(నినాదం):**

యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్ అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యానించారు. ఆర్థిక, వ్యవసాయ శాఖల్లో డ్రోన్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఏపీలో రూ.480 కోట్లతో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ప్రారంభిస్తున్నామని చెప్పుకొచ్చారు. శుక్రవారం పుట్టపర్తిలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, సీఎం చంద్రబాబు పర్యటించారు. పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. రూ.15,803 కోట్లతో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారు. పుట్టపర్తి ` కోడూరు రోడ్డులోని 130 ఎకరాల విస్తీర్ణంలో డిఫెన్స్ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. ఆయుధ ఉత్పత్తిలో స్వావలంబన దిశగా భారత్ అధ్యయనం చేస్తోందని తెలిపారు. రక్షణ శాఖలో సంపూర్ణ స్వావలంబన సాధించాలనేది కేంద్ర లక్ష్యమని ఉద్ఘాటించారు. గత పదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య అంతరం తగ్గించడానికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. డ్రోన్ హబ్‌గా కర్నూలు ఉంటుందని స్పష్టం చేశారు. ఆ దిశగా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. పబ్లిక్, ప్రైవేటు రంగాలు చేయిచేయి కలిపి నడుస్తున్నాయని తెలిపారు. గత పదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య అంతరాన్ని తగ్గించామన్నారు. 'యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ ఒక గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. 8 డ్రోన్ కంపెనీలు కలిసి కర్నూలులో డ్రోన్ సిటీ ప్రారంభానికి సిద్ధమయ్యాయి. ఇక నుంచి కర్నూలును డ్రోన్ హబ్‌గా పిలుస్తారు. ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయరంగంలో కూడా డ్రోన్ పాత్ర కీలకంగా మారింది. హెచఎఫ్‌సీఎల్ రూ.1294 కోట్ల పెట్టుబడితో రాబోతోంది. ఆయుధాల తయారీ రంగంలో స్వావలంబన దిశగా కొత్త అధ్యాయం ప్రారంభం కాబోతోంది. యుద్ధసమయంలో సొంత భద్రత కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సి వచ్చేది. కొన్నేళ్ల క్రితం రక్షణరంగంలో ప్రపంచంలోనే అతిపెద్ద దిగుమతిదారుగా ఉండేవాళ్లం. ఇప్పుడు పరిస్థితులు మారాయి.. గత పదేళ్లుగా చేసిన కఠోర శ్రమకు ఫలితాలు వస్తున్నాయి. 2004లో కేవలం భారత్ రూ.46వేల కోట్ల విలువైన ఆయుధ పరికరాల తయారీ ఉండేది. ప్రస్తుతం రికార్డు స్థాయిలో రూ.1.75లక్షల కోట్లకు చేరిందని గర్వంగా చెబుతున్నాం' అని అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, సత్యకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**దేశం గర్వించేలా పుట్టపర్తి అభివృద్ధి**

దేశం గర్వించే రక్షణ కేంద్రంగా పుట్టపర్తి తయారుకాబోతందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో 650 ఎకరాల్లో అడ్వాన్స్‌డ్ వీOడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టు నిర్మాణానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. పుట్టపర్తి అనగానే సత్యసాయిబాబా గుర్తొస్తారు. తన బోధనలతో విశ్వశాంతికి కృషి చేశారు.రాయలసీమ ఒకప్పుడు డ్రాట్ జోన్ అని.. ఇప్పుడు గ్రోత్ జోన్‌గా మారిందన్నారు. ఒకప్పుడు గోల్డ్ అంటే కేజీఎఫ్ గుర్తొచ్చేదని.. ఇకపై జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ అని చెప్పుకుంటారని తెలిపారు. ఈ ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 600 కిలోల బంగారం ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 1,500 కిలోల బంగారం ఉత్పత్తి చేస్తామన్నారు. బంగారం ఉత్పత్తికి చిరునామాగా ఏపీ నిలవనుందని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ సిందూర్ భారతీయులకు



గర్వకారణం. ఇప్పుడు అడ్వాన్స్ వీOడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టు రావడం ఎంతో కీలకమన్నారు. ఏఎంసీఏ ప్రాజెక్టు ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య పాత్ర పోషిస్తుందని చంద్రబాబు తెలిపారు. ఆధునిక స్టెల్త్ యుద్ధ విమానాల తయారీకి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందన్నారు. భారత రక్షణ శక్తిని ప్రపంచానికి చాటడంలో ఆపరేషన్ సిందూర్ ఓ ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచిందని సీఎం తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో వినియోగించిన డ్రోన్లు ఏపీలోనే తయారు చేసి పరీక్షించారని చెప్పారు. ఈ ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడితో 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఫైటర్ జెట్ ఇంటిగ్రేషన్‌తో పాటు పైలట్ టెస్టింగ్ కేంద్రంగా పుట్టపర్తి అభివృద్ధి చెందుతుందన్నారు. కేవలం 36 రోజుల్లోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగలిగామని.. జెట్ స్పీడ్‌తో అనుమతులు ఇచ్చామని తెలిపారు. శ్రీహరికోట అంతరిక్ష శక్తి, నాగాయలంక క్షిపణి శక్తి, పుట్టపర్తి రక్షణ శక్తి, విశాఖ నౌకాదళ శక్తిగా ఏపీ దేశానికి అండగా నిలుస్తుందని సీఎం అన్నారు. కడప స్టీల్ ప్లాంట్ పనులను జూన్‌లో ప్రారంభిస్తామని ప్రకటించారు. 2028 నాటికి కడప స్టీలఎa`లాంట్‌ను పూర్తిచేస్తామన్నారు. నాడు ఎన్టీఆర్, నేడు కూటమి ప్రభుత్వం రాయలసీమకు నీరిచ్చేందుకు కృషి చేస్తోందన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ ద్వారా భారతదేశంలోనే ఆధునిక డ్రోన్ ఎకో సిస్టమ్‌కు శ్రీకారం చుట్టాం. రూ.686 కోట్లతో 8 సంస్థలు ఏర్పాటు కాబోతున్నాయి. సమర్థ నీటి నిర్వహణతో సీమకు జలహారతి ఇచ్చాం. కేంద్రం సహకారంతో రాయలసీమ రూపు రేఖలు మారబోతున్నాయి. రాయలసీమను మళ్లీ రతనాలసీమ చేసే బాధ్యతను ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుంది. కడప స్టీల్‌ప్లాంట్ పనులు జూన్‌లో ప్రారంభించి 2028 నాటికి నిర్మాణం పూర్తి చేసి రాయలసీమకు కానుకగా ఇస్తాం. దేశానికి ఏపీ రక్షణకవచంగా నిలబడుతోంది. ఒకప్పుడు గోల్డ్ అంటే కేజీఎఫ్.. ఇప్పుడు జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్. ఈ ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్‌లో 600 కిలోలు, వచ్చే ఏడాది 1500 కిలోల బంగారం ఉత్పత్తి చేస్తామన్నారు.

## కేరళకు ముందస్తుగానే నైరుతి రాక



సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరిస్తుంటాయి. కానీ ఈసారి ఐదు రోజుల ముందే కేరళను తాకే అవకాశం ఉన్నట్లు ఐఎండీ శుక్రవారం వెల్లడించింది. భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ఈసారి ఎల్‌నినో భయాలు ఉన్నాయి. తూర్పు, మధ్య పసిఫిక్ మహాసముద్రం ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పుల నేపథ్యంలో ఎల్‌నినో ప్రారంభమైందని ఇప్పటికే ఇన్‌కాయిస్ ప్రకటించింది. ఈ ఏడాది ఏప్రిల్ వరకు తటస్థ పరిస్థితులు ఉండగా తాజాగా ఎల్‌నినోగా మారిందని వెల్లడించింది. ప్రస్తుత మే నుంచి 2027 జనవరి వరకు ఈ పరిస్థితులు కొనసాగుతాయని తెలిపింది. రుతుపవనాలు మొదటి దశలో అంటే జూన్ నుంచి జులై ప్రారంభంలో స్థిరమైన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ సంస్థలు అంచనా వేశాయి. అయితే ఆగస్టు, సెప్టెంబర్‌లలో ఎల్‌నినో బలపడి, దేశవ్యాప్తంగా వర్షపాతంపై ప్రభావం చూపొచ్చని పేర్కొన్నాయి.

**చిరుజల్లులతో నగరవాసులకు ఉపశమనం**

హైదరాబాద్ : గత కొద్దిరోజులుగా మండుతున్న ఎండలతో ఉక్కపోతకు గురైన ప్రజలకు శుక్రవారం సాయంత్రం కురిసిన చిరుజల్లులు కొంత ఉపశమనం కలిగించాయి. పెరిగిన ఉష్ణోగ్రతలు, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు వర్షంతో చల్లని వాతావరణం ఏర్పడింది. సాయంత్రం ఒక్కసారిగా మబ్బులు కమ్ముకోవడంతో అంబర్‌పేట పరిసర ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. దీంతో రోజంతా ఉన్న వేడి తీవ్రత తగ్గి వాతావరణం చల్లబడింది. ఎండలతో అలసిపోయిన ప్రజలు ఈ వర్షంతో ఊపిరిపీల్చుకున్నారు. అయితే సాయంత్రం సమయంలో కురిసిన వర్షం కారణంగా రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కొన్ని ప్రధాన రహదారులపై స్వల్పంగా వర్షపు నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఇళ్లకు బయలుదేరిన ఆఫీసు సిబ్బంది ట్రాఫిక్ సమస్యలతో అవస్థలు పడ్డారు. పిల్లలు, యువత వర్షాన్ని ఆస్వాదిస్తుండగా, వ్యాపారులు మాత్రం ఆకస్మిక వర్షంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో ఉష్ణోగ్రతలు కొంత మేర తగ్గే అవకాశముందని అధికారులు చెప్పారు.

## ఆర్జీకర్ మెడికల్ కాలేజీ అత్యాచార కేసు

వీరిలో అప్పటి కోల్‌కతా పోలీస్ కమిషనర్ వినీత్ గోయెల్, అభిషేక్ గుప్తా, మనోజ్ ముఖోపాధ్యాయ్ ఉన్నారు. కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పటల్‌లోని 31 ఏళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ 2024 ఆగస్టులో అత్యాచారం, హత్యకు గురైంది. ఈ ఘటన సంచలనమైంది. వైద్యులు, విద్యార్థులు, పౌర సమాజం నిరనసలకు దిగారు. ఈ ఘటనలో నిందితులను శిక్షించి న్యాయం చేయాలని, పనిప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ఆసుపత్రి అధికారులు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యత వహించాలని డిమాండ్లు వెల్లువెత్తాయి. సాక్ష్యాలను తారుమారు చేయడం, పోలీసు చర్యలో జరుగుతున్న జ్యాపం, సంస్థాగతమైన నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాలతో ఈ కేసును సీబీఐ చేపట్టింది. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో ఈ ఘటనను బీజేపీ ప్రధానంగా ప్రస్తావించింది. ఆర్జీ కర్ బాధితురాలికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చింది. బాధితురాలి తల్లికి రత్న దేబ్‌నాథ్‌కు పానిహతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టిక్కెట్ కూడా ఇచ్చింది. ఆ నియోజకవర్గం నుంచి టీఎంసీ అభ్యర్థి తీర్థంకర్ ఘోష్‌పై రత్న దేబ్‌నాథ్ 28,836 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. ఈ క్రమంలో ఆ ముగ్గురు అధజకారులపై సిఎం తక్షణ చర్యలకు ఉపక్రమించారు.

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న వారు ఓ కార్యక్రమం ముగించుకుని తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బ్రిడ్జిపై మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ట్రాక్టర్ కిందకు పడిపోయిందని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే లారీ ఢీకొట్టడంతో వంతెన పైనుంచి ట్రాక్టర్ కిందపడిందని కూడా అంటున్నారుజ ఈ ప్రమాదంలో ఏడాది చిన్నారి సహా ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. మరో 10 మందికి గాయాలయ్యాయి. కొప్పల తాలూకా మునీరాబాద్ వద్ద వంతెనపై ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగే సమయానికి ట్రాక్టర్‌లో 16 మంది ఉన్నారు. మునీరాబాద్ సవి□పంలోని హులిగమ్మ దర్శనానికి ట్రాక్టర్‌లో భక్తులు వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టింది. మృతులను సండూరు, కూడ్లిగి ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. ఘటనాస్థలాన్ని కొప్పల, విజయనగర ఎస్పీలు పరిశీలించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సవి□పే ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన 10 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదానికి గల అసలు కారణాలపై విచారణ చేపట్టారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## పరువు నష్టం కలిగించేలా వార్తల ప్రసారం

తన కుమారుడు భగీరథ్ పోక్సో కేసుతో పాటు తనపైన దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో తన పేరు, ఫొటోలు, వీడియోలు వాడొద్దంటూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన పేరుతో ఇప్పటివరకు సోషల్ మీడియాలో, యట్యూబ్ ఛానళ్లలో ఉన్న వీడియోలను తొలగించాలని కోర్టును బండి సంజయ్ కోరారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగేలా ప్రచారం జరుగుతోందని న్యాయస్థానానికి బండి సంజయ్ వివరించారు. ఈ క్రమంలో సోషల్ మీడియా, యూట్యూబ్, మీడియాలో బండి సంజయ్‌పై వచ్చిన కథనాలను వెంటనే తొలగించాలని సిటీ సివిల్ కోర్టు ఆదేశించింది. తదుపరి ఆదేశాల వరకు ఎలాంటి కథనాలు ప్రసారం చేయొద్దని న్యాయస్థానం స్పష్టం చేసింది. యూట్యూబ్, సోషల్ మీడియాలో బండి సంజయ్‌కి వ్యతిరేకంగా ఉన్న పోస్టులను వెంటనే తొలగించాలని సిటీ సివిల్ కోర్టు ఆదేశించింది.

## గోప్యతకు భంగం కలిగించడంపై పోలీసుల కేసులు

ఇవి వైరల్‌గా మారడంతో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాలిక, ఆమె కుటుంబ వివరాలు బయటపెట్టిన వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే పలు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ అకౌంట్లను గుర్తించి సంబంధిత యూఆర్‌ఎల్‌లను ఉన్నతాధికారులకు పంపించారు. ఖాతాలను నిర్వహిస్తున్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకునేందుకు రంగంలోకి దిగారు. బాధితురాలి గోప్యతకు భంగం కలిగిస్తే శిక్ష తప్పదంటూ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. సోషల్ మీడియాలో ఇలాంటి పోస్టులను షేర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బండి భగీరథ్ కనిపించడం లేదంటూ

## నిజామాబాద్‌లో వెలసిన పోస్టర్లు



**నిజామాబాద్ ప్రతినిధి, మే 15 (నినాదం) :** కేంద్ర మంత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరథ పరారీలో ఉన్నాడంటూ నిజామాబాద్ లో పోస్టర్ లు వెలిసాయి. నగరంలోని ప్రధాన కూడళ్లలోపరారీలో ఉన్నాడు అంటు పోస్టర్లను గుర్తు తెలియని పోస్టర్లను గోడలకు అతికించారు.శుక్రవారం తెల్లవారే సరికి జిల్లా కేంద్రంలో పలు ప్రాంతాల్లో కేంద్ర మంత్రి బండిసంజయ్ తో తనయుడి ఫోటోలు ముద్రించిన పోస్టర్లు వెలిశాయి. ఆచూకీ తెలిస్తే సమీపంలోనిపోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వండి అంటు వెలసిన పోస్టర్లు తీవ్ర చర్చనీయాంశంగామారింది. సంబంధిత పోస్టర్లను ఎవరు వేశారు అనేది తెలియలేదు. ఇప్పటికే ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు, ప్రతి పక్షాలు బండి భగీరథ్ ను అరెస్టు చేయాలని, కేంద్రమంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న తరుణంలో జిల్లాలోబండి భగీరథ్ పరారీ పోస్టర్లు వెలియడంలో దాని వెనుక ఎవరు ఉన్నారు అనే చర్చమొదలైంది.ఈనెల 8 బండి భగీరథ్ మీద పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ప్రధాని మోదీ పర్యటనఅనంతరం బండి భగీరథ్ కేసును తీవ్రంగా పరిగణించి ప్రభుత్వం సీట్ ను ఏర్పాటు చేసింది.సీనియర్ ఐపిఎస్ ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించింది.నాటి నుంచి బండి భగీరథ్పరారీలో( అబ్ స్కాండింగ్ )లో ఉన్నారని పోలీసులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇటివలపోలీస్ శాఖ నోటీసులు జారీ చేయగా తనకు రెండు రోజుల గడువు కావాలని పోలీసులకు బండిభగీరథ్ మెయిల్ చేసిన విషయం తెలిసిందే. గురువారం హైదరాబాద్ చుట్టు పక్కల ప్రాంతాల్లోబండి భగీరథ్ కనపడటం లేదని పోస్టర్ వెలిసి కలకలం రేపాయి. ఈ నెల 14న బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిటిషన్పై హైకోర్టులో వాదనలు జరుగగా వారం రోజులు వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్ఉత్తర్వులపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగే సమయంలో బండి భగీరథ్ కనిపించడంలేదని పోస్టర్ రాష్ట్ర వ్యాప్తంగా వెలిసినట్లు ప్రచారం జరుగుతుంది.. పోస్టర్ల వెనుక ఎవరి ప్రమేయం ఉందో తెలియరాలేదు.

## జాయింట్ కలెక్టర్‌కు వినతి



**మధిర, మే 15 (నినాదం):**
శుక్రవారం ఉదయం మధిర ఎంపీడీవో కార్యాలయం నందు జాయింట్ కలెక్టర్ కు జవహర్ ఎత్తిపోతల పథకం పరిధిలో భూ సేకరణకు సంబంధించిన సమస్యల వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం పారుపల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ భూ సేకరణ ప్రక్రియలు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా భూములకు సరైన పరిహారం అంతకపోవటం, పాత రికార్డుల కారణంగా యాజమాన్య సమస్యలు తలెత్తడం వంటి అంశాలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే కొంతమంది రైతులకు ఇప్పటికీ పరిహారం అందకపోవటం వల్ల వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగేలా, పారదర్శకంగా, వేగవంతంగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి మరియు మధిర మండల రైతులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అధికారులు,

**గద్వాల ప్రతినిధి మే 15,(నినాదం):**
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ మండలంలోని ఉప్పల్, మేడికొండ, చిన్న తాండ్రపాడు, నవరోజీ క్యాంప్ గ్రామాలల్లో వరి కొనుగోలు కేంద్రాలను శుక్రవారం అధికారులు తనిఖీ చేస్తూ,అనంతరం జిల్లా పరిశ్రమల కేంద్రం జీ.ఎం రామలింగేశ్వర గౌడ్, సివిల్ సప్లైస్ డిటి ప్రశాంత్ గౌడ్ ,ఏఓ జనార్దన్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఓ పి ఎం ఎస్ ఆన్‌లైన్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేయాలని.ఎండల దృష్ట్యా కేంద్రాల వద్ద రైతులకు టెంట్లు, తాగునీరు ఏర్పాటు చేయాలని,ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీలో అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల అరెస్టు

64 లక్షల విలువచేసే 128 కిలోల
గంజాయి పట్టివేత
ఒడిస్సా నుండి తమిళనాడుకు
గంజాయి తరలింపు
వివరాలు వెల్లడించిన
వైరా ఏసిపి సారంగపాణి





**వైరా మే 15 (నినాదం):**
అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు అంతర్రాష్ట్ర స్మగ్లర్లను శుక్రవారం అరెస్టు చేసినట్లు వైరా ఏసిపి సారంగపాణి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి.... వైరా ఎస్సై పుప్పాల రామారావు తన సిబ్బందితో కలిసి వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామం వద్ద ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించేందుకు వెళుతుండగా మార్గమధ్యంలో రోడ్డు ప్రక్కన 5 గోనెసంచులతో అనుమానాస్పదంగా నిలబడి ఉన్న ముగ్గురు వ్యక్తులను గుర్తించారు. వారిని తనిఖీ చేయగా ఐదు గోనెసంచులలో మొత్తం 60 పాకెట్లలో సుమారు 64 లక్షల విలువ చేసే, 128 కిలోల ఎండు గంజాయిని, ఒరిస్సా లోని మల్కాన్గిరి ప్రాంతం నుంచి తమిళనాడుకు అక్రమంగా తరలిస్తున్నట్టు గుర్తించారు. గంజాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురు స్మగ్లర్లను అరెస్ట్ చేశారు. మనుయాల్ బోత్ర( 24 సంవత్సరాలు), రాబా కాలనీ, దొ రగూడా పంచాయతీ, చిత్రకొండ బ్లాక్, మల్కాన్గిరి జిల్లా, ఒడిస్సా రాష్ట్రం, చిటికల సన్యాసినాయుడు ( 25 సంవత్సరాలు), నాతవరం మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, లక్ష్మణ్ కిలో ( 24 సంవత్సరాలు), కమర్ గూడ, బోడపొద్దూర్, చిత్రకొండ పోలీస్ స్టేషన్ పరిధి, మల్కాన్గిరి జిల్లా, ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ సారంగపాణి మాట్లాడుతూ సమాజాన్ని నాశనం చేస్తున్న మాదకద్రవ్యాల అక్రమ వ్యాపారం, రవాణా, వినియోగం వంటి అక్రమ కార్యకలాపాలపై ఖమ్మం కమిషనరేట్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, భవిష్యత్తును కాపాడుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.

విజ్ఞానులను తయారు చేయడంలో

## గ్రంథాలయాల పాత్ర కీలకం



**నాగర్ కర్నూల్ మే 15 ( నినాదం) :**
సమాజంలో ప్రజలను విజ్ఞానులుగా తీర్చిదిద్దడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని నాగర్ కర్నూల్ విద్యా శాఖ అధికారి రమేష్ కుమార్ పేర్కొన్నారు.గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా జిల్లా గ్రంథాలయంలో విద్యా వారోత్సవాల ఉత్సాహం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా శుక్రవారం విద్యా వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విద్యా వ్యవస్థలో జ్ఞాన కేంద్రాలుగా కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. విద్యార్థుల్లో పఠన అలవాటును పెంపొందించడం ద్వారా వారి సృజనాత్మకత, విశ్లేషణా సామర్థ్యం, ఆలోచనా శక్తి అభివృద్ధి చెందుతుందని ఆయన వివరించారు. "పుస్తకాలు మనకు నిజమైన మార్గదర్శకులు. తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని మరింత విస్తరించాలంటే గ్రంథాలయ పఠనం అత్యంత అవసరం" అని రమేష్ కుమార్ అన్నారు. ఆధునిక సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా పుస్తకాల ద్వారా లభించే లోతైన జ్ఞానానికి ప్రత్యామ్నాయం లేదని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు రోజువారీ జీవితంలో కనీసం కొంత సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించాలని ఆయన సూచించారు.

ఎడ్మ కిష్టారెడ్డి ట్రస్ట్ ద్వారా డిగ్రీ విద్యార్థులకు

## బంగారు పతకాల ప్రధానం



**కల్వకుర్తి మే 15 (నినాదం):**
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శర్వాణి ఆధ్వర్యంలో గ్రంథాలయ పుస్తకాల దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎడ్మ కిష్టారెడ్డి స్మారక ట్రస్ట్ ఫౌండర్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం రూ.50 వేలను, మెరిట్ విద్యార్థులకు ప్రతి సంవత్సరం బంగారు పతకాలను అందిస్తామని వారన్నారు. ఇంతకు ముందు డిగ్రీ కళాశాల విద్యా ర్థుల అభివృద్ధికి రూ.1.50 వేల విలువైన పుస్తకా లను ప్రధానం చేశామని వారు గుర్తు చేశారు. అదేవిధంగా మానవతా ఫౌండేషన్ వారు పుస్తకాల అల్మారాలను మరియు టీఎన్జీవో తాలూకా అధ్యక్షులు సురేష్ గౌడ్ పోటీ పరీక్షల కోసం భారత రాజ్యాంగానికి సంబంధించిన 50 పుస్తకాలను బహూకరించారు. కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని వారు అన్నారు

## వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్యదర్శికి వినతి

**మధిర, మే 15 (నినాదం):**
మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం గోవిందాపురం (ఎ) గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు ఆ గ్రామ వ్యవసాయ కార్మికులు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలియజేశారు. అనంతరం మహిళా సంఘం మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత ఆధ్వర్యంలో, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి కి అందజేయడం జరిగింది.



# డెంగ్యూ నివారణే ఉత్తమ రక్షణ

– డిఎంహెచ్ఓ డాక్టర్ రామారావు



**ఖమ్మం, మే 15(నినాదం ):**
డెంగ్యూ నివారణే ఉత్తమ రక్షణ, డెంగ్యూ వ్యాధి పై ప్రజల్లో అవగాహన కల్పించాలి ని జిల్లా వైద్యాధికారిడాక్టర్ డి రామారావు అన్నారు. ప్రతి సంవత్సరం మే 16న "జాతీయ డెంగ్యూ దినోత్సవం"ను దేశ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. డెంగ్యూ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, దాని నివారణ చర్యలను విస్తృతంగా తెలియజేయడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొంటూ,డెంగ్యూ వ్యాధి "ఏడీస్ "దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది అని,ఈ దోమలు ముఖ్యంగా శుభ్రమైన నిల్వ నీటిలో పెరుగుతాయి అని,పగటి సమయంలో ఎక్కువగా కుడుతాయి అని, జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులు, కళ్ల వెనుక నొప్పి, వాంతులు, చర్మంపై ఎర్రటి మచ్చలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని పేర్కొంటూ, డెంగ్యూ నివారణలో ప్రతి వ్యక్తి బాధ్యత ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా క్రింది జాగ్రత్తలు పాటించాలని,ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలిని, కూలర్లు, డ్రమ్స్, బకెట్లు, ఫ్లవర్ పాట్స్, కొబ్బరి చిప్పలు, టైర్లు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా వారానికి ఒకసారి/ రెండు సార్లు ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని, పరిసరాలు పరిశుభ్రత ఉంచుకోవాలని, నీటి ట్యాంకులు ను ఎప్పటికప్పుడు మూతపెట్టాలి అని, పూర్తి చేతుల దుస్తులు ధరించాలి అని,దోమల నివారణ కోసం దోమ తెరలు , దోమల నివారణ మందులు దోమల కాయిల్స్ ఉపయోగించాలి అని, జ్వరం వచ్చినప్పుడు స్వీయ వైద్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలిని,(గాంజూఅతీఅఅ)ఆస్పిరిన్ వంటి టాబ్లెట్లు మందులు వైద్యుల సలహా లేకుండా వాడరాదు అని,పిల్లలు మరియు వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని,ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామాలు, పట్టణాల్లో లార్వా నిరోధక కార్యకలాపాలు, పొగ మంచు ( ఖీశీస్త్రస్త్రఱఅస్త్ర) కార్యక్రమాలు, ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా ఆరోగ్య శాఖ సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు."మన ఇంటి పరిశుభ్రత -మన ఆరోగ్య భద్రత" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ డెంగ్యూ నివారణలో భాగస్వాములు కావాలని కోరడం జరిగింది. జిల్లా మొత్తంలో డెంగ్యూ శాంపిల్స్ 2152, పరీక్షించగా, మూడు పాజిటివ్ కేసులను గుర్తించడం జరిగింది.

# చెంచుల జీవనోపాధి అభివృద్ధికి టీజీఐఎల్పీ కీలకం

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**నాగర్ కర్నూల్ మే 15 ( నినాదం):**
నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఆదివాసి గిరిజన అత్యంత పేద, వెనుకబడిన వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తెలంగాణ ఇన్‌క్లూజివ్ లైవ్లీహుడ్స్ ప్రోగ్రాం (టీజీఐఎల్పీ)ను సమర్థవంతంగా అమలు చేసి చెంచు గిరిజన కుటుంబాలను ఆర్థికంగా స్వావలంబన దిశగా తీసుకెళ్లాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ పెంట గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, అత్యంత పేదరిక పరిస్థితుల్లో జీవిస్తున్నట్లు గుర్తించిన 34 చెంచు కుటుంబాలతో సమావేశమై వారి సమస్యలను నేరుగా కలెక్టర్ తెలుసుకున్నారు. కుటుంబాల జీవన విధానం, ఉపాధి అవకాశాలు, ఆరోగ్య పరిస్థితులు, పిల్లల విద్య, తాగునీటి సౌకర్యాలు వంటి అంశాలపై సమగ్రంగా ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...., చెంచు గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తరతరాలుగా అడవులపై ఆధారపడి జీవిస్తున్న చెంచు కుటుంబాలను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధిలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. టీజీఐఎల్పీ కార్యక్రమం ద్వారా ఎంపిక చేసిన కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించి, వారిని స్వయం ఆదాయం పొందే స్థాయికి చేర్చాలని అత్యంత పేదరికంతో ఉన్న కుటుంబాలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగానే కాకుండా, ఆర్థికంగా నిలదొక్కుకునే కుటుంబాలుగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి కుటుంబానికి వారి సామర్థ్యాలు, ఆసక్తులను ఆధారంగా చేసుకుని ప్రత్యేక జీవనోపాధి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. పశుపోషణ, కోళ్ల పెంపకం, చిన్న చిన్న వ్యాపారాలు, అటవీ ఉత్పత్తుల ఆధారిత ఉపాధి, వ్యవసాయ అనుబంధ రంగాల్లో శిక్షణలు ఇచ్చి ఆదాయ వనరులు పెంచాలని అధికారులకు ఆదేశించారు.చెంచు మహిళల ఆర్థిక సాధికారతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, మళ్లీ 20వ తేదీన సందర్శిస్తానని అప్పటివరకు వారికి అనువైన స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించాలని కోరారు. మహిళా సంఘాల ద్వారా పొదుపు అలవాట్లు పెంపొందించి, బ్యాంకు లింకేజీలు కల్పించడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించాలని, గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.మల్లాపూర్ పెంటలో మౌలిక వసతుల కొరతపై గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, తాగునీరు, విద్యుత్, రహదారులు, ఆరోగ్య సేవలు, విద్యా సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పిల్లలు చదువుకు దూరం కాకుండా ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో ప్రవేశాలు కల్పించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన చెంచు కుటుంబాలకు చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, పింఛన్లు, రేషన్, ఆరోగ్య భద్రత పథకాలు, గృహ నిర్మాణ పథకాలు వంటి ప్రయోజనాలు అందకుండా ఎవరూ మిగలకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. చెంచు కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు మానవీయ దృక్పథంతో పరిష్కరించాలని, గ్రామ స్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యం కేవలం సాయం అందించడం మాత్రమే కాకుండా, ప్రతి కుటుంబం గౌరవప్రదమైన జీవితం గడపగలిగే స్థాయికి తీసుకెళ్లడమేనని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి చిన్న ఓబులేష్, అచ్చంపేట ఆర్డీవో యాదగిరి గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.


కడ్తాల్, మాధారం విద్యార్థులకు

## బస్సు సౌకర్యం కల్పించాలి



**కల్వకుర్తి మే 15 (నినాదం):** మక్తమాధారం, రేఖ్య తండా మరియు కడ్తాల్ గ్రామాల నుండి ఇబ్రహీంపట్నం వెళ్లే విద్యార్థులు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు లక్ష్మీ నర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నేతలతో కలిసి శుక్రవారం హైదరాబాద్ నగరం బస్ భవన్ లో తెలంగాణ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ శ్రీదేవిని కలిసి సమస్యలను వివరించారు. ప్రతిరోజు మక్తమాదారం కడ్తాల్ గ్రామాల నుండి ఉన్నత విద్య కోసం విద్యార్థులు ఇబ్రహీంపట్నంకు పదుల సంఖ్యలో ప్రయాణం చేస్తున్నారని వీరికి సరైన సమయంలో బస్సులు అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు మేనేజర్ కు వివరించినట్లు తెలిపారు. ఉన్నత విద్య కోసం ఇబ్రహీంపట్నం వెళుతున్న విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం 7 గంటలలోపు మాదారం నుండి కడ్తాల్ మీదుగా ఇబ్రహీంపట్నం వరకు ప్రస్తుత ఉన్న ఇబ్రహీంపట్నం డిపో బస్సును కొనసాగిస్తూ, తిరుగు ప్రయాణం కొరకు సాయంత్రం 4 గంటలకు ఇబ్రహీంపట్నం నుండి బయలుదేరి,కడ్తాల్ మీదుగా మాదారం వరకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని మేనేజర్ ను కోరినట్లు తెలిపారు. అదేవిధంగా ఫలక్ నుమా డిపోకు చెందిన బస్సు కొత్తపేట నుండి మాదారం వరకు పొడిగించాలని కోరినట్లు తెలిపారు. విద్యార్థులకు మరియు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మక్తమాదారం మాజీ సర్పంచ్ సులోచన సాయిలు,ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మంజుల చంద్రమౌళి, సత్యనారాయణ గౌడ్, మల్లేష్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం



**కల్వకుర్తి మే 15 (నినాదం):**
స్థానిక కల్వకుర్తి వికాస్ టెక్నో స్కూల్లో టాపర్లకు ఘనంగా సన్మానం చేశారు. వర్షిత్, అభిరామ్, సంజయ్ ఐదువందల పైగా మార్కులు సాధించిన విద్యార్థులను వాళ్ల తల్లిదండ్రుల సమక్షంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్ రాఘవాచారి మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించారు,విద్యార్థులు పట్టుదల, ఇష్టంతో చదివితే ఎంతటి విజయానైనా సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్, మహమ్మది, రామలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీనివాసులు, యాదయ్య, రాణి పాల్గొన్నారు.

గ్రంథాలయాలను

## సద్వినియోగం చేసుకోవాలి

-నిరుద్యోగులు లక్ష్యాలకు అనుగుణంగా చదవాలి
-లైబ్రరీ డే లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల బ్యూరో మే 15 (నినాదం):**
గ్రంథాలయంలోని పత్రికలు, పుస్తకాలను పాఠకులు, విద్యార్థులు, నిరుద్యోగులు చదివి సద్వినియోగం చేసుకోవాలని, గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో శుక్రవారం లైబ్రరీ డే సందర్భంగా గద్వాలలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. లైబ్రరీలో వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల కు, నిరుద్యోగులకు అవసరమైన అప్డేట్ పుస్తకాలను తెప్పిస్తామన్నారు. విద్యార్థులు ఒక కమిటీగా ఏర్పడి తమకు కావాల్సిన పుస్తకాల లిస్ట్ రాసి ఇవ్వాలన్నారు. గ్రూప్స్, బ్యాంకింగ్, టీచర్, తదితర ఉద్యోగాలకు సాధన చేస్తున్న నిరుద్యోగులు పక్కా ప్రణాళికతో లక్ష్యాలకు అనుగుణంగా చదివితే పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారన్నారు. ఓకే నోటిఫికేషన్ కోసం కాకుండా నిరుద్యోగులు తాము చదివిన కోర్సులకు రిలేటెడ్ గా ఉండే ఇతర ఉద్యోగాల కోసం కూడా సాధన చేస్తే ప్రయోజనం ఉంటుందనీ సూచించారు. గ్రంథాలయ పక్కా భవన నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రంథాలయాన్ని సమీపంలో ఉన్న పాత కోర్టు భవనంలోకి మార్చడానికి సంబంధిత అధికారులతో మాట్లాడతానన్నారు. ప్రస్తుతం ఉన్న గ్రంథాలయంను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నూతన భవన నిర్మాణానికి ప్రస్తుతం ఉన్న నిధులేకాక ఎంపీ నిధులతో పాటు కలెక్టర్ నిధులను కూడా మంజూరు చేస్తామన్నారు. టాయిలెట్స్, ఫ్యాన్లు, లైట్లు, కంప్యూటర్స్ అప్డేట్, ఇంటర్నెట్, ఇన్వర్టర్, తదితర సమస్యలను పలువురు నిరుద్యోగులు తన దృష్టికి తీసుకొచ్చినందున పరిష్కరిస్తామన్నారు. మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉండడంతో అందుబాటులో ఉన్న నిధులతో త్వరలోనే నిర్మిస్తామన్నారు. గ్రంథాలయంకు వచ్చే పాఠకులు తప్పనిసరిగా రిజిస్టర్లో సంతకాలు పెట్టాల ని, లైబ్రరీ మెంబర్షిప్ కార్డును తీసుకొని సద్వియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రంథాలయంలోని వివిధ సమస్యలపై కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ గ్రంథాలయ పరిసరాలను పరిశీలించి మరుగుదొడ్లను శుభ్రం చేసేందుకు స్కావెంజర్ ను నియమి స్తామన్నారు. సమీపంలోని నీటిపారుదల శాఖ కార్యాలయాన్ని సందర్శించి అక్కడి ఉద్యోగులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, డీఈవో విజయలక్ష్మి, లైబ్రేరియన్ రామాంజ నేయులు, తదితరులు పాల్గొన్నారు.

యువత విజ్ఞాన పెంపునకు

## గ్రంథాలయాలు ఎంతో దోహదం

– ఖమ్మం నగర ఎంఈఓ శైలజ లక్ష్మి



**ఖమ్మం, మే 15(నినాదం ):**
యువత విజ్ఞానానికి ప్రభు త్వం ఆధ్వర్యంలో నడుస్తున్న గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయని, వాటిని అందిపుచ్చుకొని యువత ఉన్నత శిఖరాలకు ఎదగాల ని ఖమ్మం నగర ఎంఈఓ శైలజ లక్ష్మీ అన్నారు. శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం నందు ప్రజా పాలన ప్రగతి ప్రాణాలికలో భాగముగా ఎడ్యుకేషన్ డే సందర్భంగా పుస్తక ప్రదర్శన నిర్వహించటాము జరినది తర్వాత బ్రాలీ లిపి పుస్తకాలు మరియు భారత రాజ్యంగం అందుబాటులో ఉంచటం జరిగినది .ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మండల విద్య అధికారి అయినటువంటి కె.వి. శైలజాలక్ష్మి గారు పాల్గొనీ గ్రంథాలయాల గురించి పుస్తక పఠనం గురించి పుస్తక ప్రదర్శన గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రిక్కబజార్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు. శాంత , మామిళ్ళ గూడెమ్ హైస్కూల్. లక్ష్మీ, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె. కరుణ కుమారి జిల్లా గ్రంథాలయ సంస్థ యూనియన్ అధ్యక్షులు కె.వి.ఎస్. ఎల్. యన్. రాజు , కార్యదర్శి,. ఇమాం . లైబ్రేరియన్స్ బి. బాబు. కె. రవిబాబు. కె.విజయకుమారి. జె. భాస్కర్. అఖిల్. యం.రోహిత్.బి. రేణుక పాల్గొన్నారు.

సంపాదకీయం

# ట్రంప్ కుంపటితో ఆర్థిక రంగం కుదేలు !

ఇరాన్‌పై దాడితో ప్రపంచ దేశాలను ప్రమాదంలో పడేసిన ట్రంప్ ఇంకా మేల్కొనలేదు. తనవల్ల ప్రపంచం అతలాకుతలం అయ్యిందే అన్న కించిత్ చింతన కూడా కానరావడం లేదు. పైపచ్చు..ఇరాన్‌ను భూమండలం మీద లేకుండా చేస్తామని కూడా ప్రకటించారు. ఇరాన్ సంగతి ఎలా ఉన్నా...భారత్ లాంటి దేశాలు చమరు ధరలతో విలవిల్లాడుతున్నాయి. ఆర్థిక సంక్షోభం తప్పేట్లుగా లేదు. చమురు రవాణా ఆగిపోవడంతో పాటు, ముడి చమురు ధరలు పెరగడంతో నానాయాతన పడాల్సి వస్తోంది. తాజాగా భారత్‌లో పెట్రో, డీజిల్ దలరు పెరిగాయి. ఈ పెరుగుదల ఒక్క ఇంధనంపైనే ఉండదు. ఇకనుంచి అన్నిరంగాల పై దీని ప్రభావం పడుతుంది. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతాయి. విమానయాన రంగం ఇప్పటికే గగనకుసుమమైంది. ఇది మరింత ప్రమాదంలో పడనుంది. వెరసి సామాన్యుల బతుకులు భారం కానున్నాయి. పొదుపు మంత్రం ప్రకటించిన ప్రధాని మోడీ కాన్వాయ్‌లను తగ్గించారే తప్ప, అసలు పొందుపు విషయంలో మాట్లాడడం లేదు. దేశంలో ప్రజాప్రతినిధుల దుబారాను తగ్గించే ప్రయత్నాలపై ఎవ్వరు కూడా మాట్లాడడం లేదు. దీనికితో తోడు ఈ సంక్షోభం దృష్ట్యా ఐటి కంపెనీల్లో ఉద్యోగాల కోతలు మొదలయ్యాయి. రిక్రూట్‌మెంట్లు తగ్గాయి. ప్రధాని మోడీ ఇచ్చిన వర్క్‌ఫ్రమ్ హోమ్ విధానం అమలు సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. కరోనా సమయంలో విధిలేక ఆఫీసులు మూసుకున్న ఐటి కంపెనీలు ఇప్పుడు ఉద్యోగులను వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు పరిమితం చేయదల్చుకోలేదు. దేశంలో పెరుగుతున్న ఇంధన వినియోగాన్ని తగ్గించి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కీలక ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారు. ఉద్యోగులు వీలైనంత వరకు ఇంటి నుండే పని చేసే విధానాన్ని పాటించాలని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో, దేశీయ ఐటీ హబ్‌లలో ఒకటైన హైదరాబాద్‌పై ఈ నిర్ణయం ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం సుమారు 9 లక్షల మంది ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో మెజారిటీ ఉద్యోగులు తమ కార్యాలయాలకు చేరుకోవడానికి ప్రతిరోజూ సగటున 50 కిలోమీటర్ల మేర ప్రయాణిస్తున్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణం వల్ల అటు ట్రాఫిక్ సమస్యలు పెరగడమే కాకుండా, భారీగా ఇంధనం ఖర్చవుతోంది. ప్రధాని సూచన మేరకు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అమలు చేస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. హైదరాబాద్ ఐటీ రంగంలో ఈ విధానం వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలపై ప్రాథమిక అంచనాలు వెలువడ్డాయి. నగరంలోని మొత్తం ఐటీ ఉద్యోగులలో కనీసం సగం మంది, అంటే సుమారు 4.5 లక్షల మంది వారానికి కేవలం మూడు రోజులు ఇంటి నుండి పని చేసినా అద్భుతమైన ఫలితాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల నెలకు దాదాపు 140 కోట్ల రూపాయల విలువైన ఇంధనం ఆదా అయ్యే అవకాశం ఉందని అంచనా. ఇది దేశీయ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఊరటనిస్తుందని భావిస్తున్నారు. ఇలా ఒక్కో నగరాన్ని తీసుకుంటే గణనీయమైన మార్పులు ఉంటాయని అంటున్నారు. కోవిడ్ సమయంలో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం విజయవంతంగా అమలు జరిగినప్పటికీ, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఐటీ కంపెనీలు ఈ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. పెద్ద కంపెనీలు ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తుండగా, కొన్ని చిన్న స్థాయి సంస్థలు మాత్రం ఈ విధానం వల్ల తమ ఉత్పాదకత దెబ్బతింటుందని లేదా ఇతర నష్టాలు వస్తాయని ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వం నుండి స్పష్టమైన మార్గదర్శకాలు వస్తే తప్ప ఈ విషయంలో క్లారిటీ వచ్చేలా లేదు. కేవలం వర్క్ ఫ్రమ్ హోమ్ మాత్రమే కాకుండా, పెట్రోల్ , డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం కూడా అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఇంటి నుండే పని చేయడం వల్ల ఇంధన దిగుమతులు తగ్గి, అంతర్జాతీయ మార్కెట్‌లో భారత రూపాయి విలువ పెరగడానికి తోడ్పడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు దేశ ఆర్థిక భవిష్యత్తుకు ఈ 'వర్క్ ఫ్రమ్ హోమ్' విధానం ఒక కీలక మలుపు కానుంది. ఇకపోతే ఆర్థిక సంక్షోభం కారణంగా అనేక ఐటి కంపెనీలు కుదింపు మోజులో పడ్డాయి. ఎడాపెడా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. గత నెలలో ప్రపంచవ్యాప్తంగా 30,000 మంది ఉద్యోగులను తొలగించిన అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ ఒరాకిల్.. తాజాగా మరో షాకిచ్చింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) వంటి పలు ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్ పక్రియ ద్వారా విద్యార్థులకు జారీ చేసిన జాబ్ ఆఫర్ లెటర్లను, ప్రీ–ప్లేసమెంట్ ఆఫర్ల (పీపీఓ)ను కంపెనీ రద్దు చేసింది. ఒరాకిల్ తాజా నిర్ణయంతో ప్రభావితమైన కాలేజీల్లో ఎన్ఐటీ వరంగల్, వీఎన్ఐటీ నాగ్‌పూర్, ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ రూర్కీ, ఐఐటీ బీహెచ్‌యూ కూడా ఉన్నాయి. ఆఫర్ లెటర్ల రద్దు విషయాన్ని కంపెనీ ఈ వారంలోనే విద్యార్థులకు వెల్లడించింది. దాంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఎందుకంటే, చాలావరకు ఇంజనీరింగ్ కాలేజీలు ప్రాంగణ నియామకాల విషయంలో ఒక విద్యార్థి– ఒక ఉద్యోగం విధానాన్ని అనుసరిస్తున్నాయి. అంటే, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ పక్రియలో ఒక కంపెనీ నుంచి జాబ్ ఆఫర్ అందుకున్న విద్యార్థికి ఇతర కంపెనీల ఆఫర్లను దక్కించుకునే అవకాశం ఉండదు. దాంతో ఒరాకిల్ ఆఫర్ కోల్పోయిన వారిప్పుడు కొత్త ఉద్యోగం కోసం అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికన్ టెక్నాలజీ దిగ్గజాల్లో ఒకటైన సిస్కో కూడా భారీగా ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. వ్యాపార పునర్వ్యవస్థీకరణలో భాగంగా సిబ్బంది సంఖ్యను దాదాపు 4,000 మేర తగ్గించుకునే ఆలోచనలో ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ప్రభావిత సిబ్బందికి నేరుగా తెలియజేయడం జరుగుతుందని కంపెనీ పేర్కొంది. సిస్కో కూడా తన పెట్టుబడులను కృత్రిమ మేధ (ఏఐ)తో పాటు వేగంగా వృద్ధి చెందుతున్న ఇతర విభాగాల వైపు పెట్టుబడులను మళ్లించే ప్రయత్నాల్లో ఉంది. మైక్రోసాఫ్ట్‌పరమైన వృత్తి నిపుణుల సోషల్ నెట్‌వర్కింగ్ ఎ÷–లాట్‌ఫామ్ లింక్డ్‌ఇన్ సైతం ఉద్యోగులను తగ్గించుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలిసింది. వృద్ధి చెందుతున్న విభాగాలపై దృష్టిపెట్టేందుకు సిబ్బంది పునర్వ్యవస్థీకరించాలను కుంటున్న కంపెనీ.. అందులో భాగంగా 5 శాతం ఉద్యోగాలకు కోత పెట్టాలనుకుంటోందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. లింక్డ్‌ఇన్‌లో ప్రపంచవ్యాప్తంగా 17,500 ఉద్యోగులు పనిచేస్తున్నారు. మొత్తంగా ట్రంప్ పెట్టిన కుంపటి ఇప్పట్లో చల్లారేలా లేదు. ప్రపంచ ఆర్థిక స్థితిని ఎంతగా దిగజారుస్తుందో ఇప్పుడే చెప్పలేం. భారత్ ఆర్థిక వ్యవస్థపై మాత్రం తీవ్ర ప్రభావం పడడం ఖాయమని చెప్పవచ్చు.

# ఆదివారం నుంచి అధిక జేష్టమాసం

**పెళ్లిళ్లు తదితరాలకు నెలపాటు విరామం**

**శుభముహూర్తాలకు**

**బ్రేక్ వేళ తగ్గిన బంగారం ధరలు**



**విజయవాడ,మే15(నినాదం):** అధిక జేష్టమాసంతో శుభముహూర్తాలు అయిపోయాయి. మరో నెలరోజుల తరవాతనే పెళ్లి తదితర ముహూర్తాలకు ఛాన్స్ ఉంది. గురువారం నుంచి అన్నిరకాల శుభ ముహూర్తాలు ముగిసాయని పండితులు చెబుతున్నారు. ఫిబ్రవరి నుంచి మే 13 వరకూ తెలుగు లోగిళ్ళ ను వివిధ రకాల శుభకార్యాలతో కళకళలాడాయి. ఇప్పుడు ముహూర్తాలు నెల రోజల పైబడి లేవని సెలవిచ్చారు. ఆదివారం నుంచి అధిక జ్యేష్ట మాసం రానుండడంతో జూన్ 20 వరకూ మంచి రోజులు లేవని పురోహితులు చెపుతున్నారు.జూన్‌లో చివరి 8 రోజులు మంచి ముహూర్తాలున్నాయని పండితులు వివరిస్తున్నారు. జూలైలో మరో నాలుగు రోజులు మాత్రమే ముహూర్తాలున్నాయిని ఆ తరువాత చతుర్మాసం తదితర కారణాలతో ఆగస్టులో 11 రోజులు, సెప్టెంబరులో 4, అక్టోబరులో మరో 4 రోజులు మాత్రం ముహూర్తాలున్నా చతుర్మాసం అడ్డొస్తోందని పురోహితులు అంటున్నారు. ఆ తరువాత నవంబరులో కార్తీక మాసం కారణంగా 11 రోజులు, డిసెంబరులో మరో 14 రోజుల్లో కూడా అనువైన ముహూర్తాలున్నాయంటున్నారు. దీంతో పెళ్లిళ్లపై ఆధారపడ్డ వారు ,ఇతర కార్యక్రమాలపై ఆధారపడ్డ వారికి ఖాళీగా ఉండాల్సిన ఆగత్యం ఏర్పడింది. కారణం ఏదైనా భారత్‌లో బంగారం ధరల ర్యాలీకి బ్రేక్ పడినట్టు కనిపిస్తోంది. అంతర్జాతీయ అనిశ్చితులు, కేంద్రం దిగుమతి సుంకాల పెంపు నేపథ్యంలో బంగారం, వెండి ధరల్లో భారీ కోత కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శుక్రవారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,60,090కు పడిపోయింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే ధరలో ఏకంగా రూ.2,240ల మేర కోత పడింది. 22 క్యారెట్ల పసిడి ధర కూడా రూ.1,46,750కు చేరుకుంది. నిన్నటితో పోలిస్తే ధర రూ.2,050ల మేర తగ్గింది. నగరంలో వెండి ధరలో కూడా రూ.10 వేల కోత పడింది. ప్రస్తుతం కిలో వెండి రూ.3.05 లక్షల వద్ద ట్రేడవుతోంది ఇతర ప్రధాన నగరాల విషయానికి వస్తే చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,63,390గా ఉంది. ఢిల్లీలో రూ.1,60,240గా, ముంబైలో రూ.1,60,090 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల ఆర్నమెంటల్ పసిడి ధర రూ.1,49,500గా, ఢిల్లీలో రూ.1,46,900గా, ముంబైలో రూ.1,46,750గా ఉంది. చెన్నై సహా పలు నగరాల్లో వెండి దర రూ.3.05 లక్షల వద్ద ట్రేడవుతోంది. నిన్నటితో పోలిస్తే దేశంలో కిలో వెండి ధర రూ.10 వేల మేర తగ్గింది.

# గతేడాది కూడా నీట్ ప్రశ్నాపత్రం లీక్

**లీక్ పేపర్లతో ప్రభుత్వ వైద్య కళాశాల్లో సీట్లు**

**టెన్త్. ఇంటర్‌లో అత్తెసరు మార్కులు వచ్చినా నీట్‌లో హవా**

**గతేడాది లీక్ ఆనవాళ్లపై దృష్టి సారించిన సిబిఐ**




**న్యూఢిల్లీ,మే15(నినాదం):** నీట్ 2026 పరీక్ష పత్రం లీకేజీపై దృష్టిపెట్టిన అధికారులకు గతేడాది లీక్ ఆనవాళ్లు బయట పడుతున్నాయి. కీలక నిందితుడైన వికాస్ బివాల్ గతేడాది యశ్ యాదవ్ నుంచి నీట్ ప్రశ్నపత్రం కొనుగోలు చేసినట్లు సీబీఐ అనుమానిస్తుంది. దీంతో ఈ యేడాది కూడా యశ్ నుంచే వికాస్ ఈ పేపర్‌ను కొన్నాడు. ఈ వ్యవహారంలో యశ్ తండ్రి మంగిలాల్ బివాల్, అంకుల్ దినేశ్ బివాల్ హస్తం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. వికాస్ అతడి సోదరిలు ప్రగతి, కజిన్స్ సానియా, గుంజన్, పలాక్‌లు కూడా గతేడాది వైద్యవిద్య సీట్లు పొందారు. వీరంతా కూడా లీకైన పేపర్ సాయంతోనే సీట్లు సాధించినట్లు తెలుస్తోంది. వికాస్‌కు పదో తరగతిలో 63శాతం, 12వ తరగతిలో 55శాతం మార్కులు వచ్చాయి. ఇక 2024లో నీట్ పరీక్ష రాస్తే కేవలం 720కి గాను 240తో సరిపెట్టుకొన్నాడు. సికార్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో 46 పరీక్షలు రాస్తే సగటున 384 మార్కులు వచ్చాయి. కానీ, 2025లో మాత్రం 85.11 పర్సెంటైల్‌తో గవర్నమెంట్ కాలేజీలో సీటు సాధించడం విశేషం. ఇక ఆయన సోదరి ప్రగతి 10వ తరగతిలో 69శాతం , 12వ తరగతిలో 91శాతం మార్కులు వచ్చాయి. 2024 నీట్‌లో 720కి 355 మార్కులే వచ్చాయి. కానీ, సికార్‌లోని కోచింగ్ సెంటర్‌లో 50 నమూనా పరీక్షలు రాస్తే మార్కులు ఏనాడు 320– 342 దాటలేదు. కానీ, 2025లో హఠాత్తుగా 92.53 పర్సంటైల్‌తో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. ఇక మరో కజిన్ సోనియాకు 10వ తరగతిలో 63?, 12వ తరగతిలో 89? మార్కులు వచ్చాయి. 2024 నీట్‌లో 320 మార్కులతో సరిపెట్టుకొంది. సికార్‌లోని కోచింగ్ సెంటర్‌లో 49 మాక్‌టెస్ట్‌లు రాస్తే 341–361 మధ్యే మార్కులు వచ్చాయి. అదే నీట్ పరీక్ష రాస్తే మాత్రం అలవోకగా 94.07 పర్సంటైల్‌తో ప్రభుత్వ కాలేజీలో సీటు పొందింది. ఇక పలాక్‌కు 10వ తరగతిలో 93శాతం, 12వ తరగతిలో 89 శాతంమార్కులు వచ్చాయి. 2024 నీట్‌లో 512 మార్కులు మాత్రమే సాధించింది. సికార్‌లోని కోచింగ్ సెంటర్లలో నిర్వహించిన 50 నమూనా పరీక్షల్లో ఆమెకు ఏనాడు 515–550 మార్కులు దాటలేదు. కానీ, 2025 నీట్‌లో 98.61 పర్సంటైల్‌తో జైపుర్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. ఇప్పుడు అదే కుటుంబం లోని రిషి కోసం పేపర్ కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అతడు 10వ తరగతిలో 43శాతం, 12వ తరగతిలో గ్రేస్ మార్కులు 50శాతం సాధించాడు.

## నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల


**జూన్ 21న ఎగ్జామ్**

**వివరాలు వెల్లడించిన ఎన్‌టిఏ**




**న్యూఢిల్లీ,మే15(నినాదం):** ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో రద్దయిన నీట్ యూజీ 2026 పరీక్షను మళ్లీ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారైంది. జూన్ 21న, ఆదివారం ఈ పరీక్ష జరగనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ మేరకు ఎన్‌టీఏ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రీఎగ్జామ్‌కు సంబంధించి అధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని విద్యార్థులను ఎన్‌టీఏ కోరింది. హాల్‌టికెట్, ఇతరత్రా వివరాలను త్వరలోనే వెల్లడించనుంది. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3వ తేదీన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష–యూజీని (నీట్–యూజీ) నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో ఈ పరీక్ష జరిగింది. అయితే, ఈ పరీక్ష ప్రశ్నపత్రాలు కొన్నిచోట్ల లీకయ్యాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో నాటి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్‌టీఏ ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 23 లక్షల మంది మళ్లీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా.. రీఎగ్జామినేషన్‌కు మరోసారి దరఖాస్తు చేసుకోనక్కర్లేదని, ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఇదిలాఉండగా.. నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు కీలక నిందితులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. రాజస్థాన్‌లోని సికార్‌లో ఈ లీకేజీ వ్యవహారం బయటపడింది. సుమారు 410 ప్రశ్నలతో ఒక గెస్ పేపర్ పరీక్షకు ముందే విద్యార్థులకు అందగా.. అందులోని 120 కెమిస్ట్రీ ప్రశ్నలు పరీక్షలో వచ్చాయనే ఆరోపణలొచ్చాయి. ప్రశ్నల క్రమంతో పాటు ఆప్షన్లు కూడా ఒకే వరుసలో ఉండటంతో లీక్ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. మహారాష్ట్రలోని నాసిక్ నుంచి ప్రశ్నపత్నం లీక్ అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచి రాజస్థాన్, హరియాణా, జమ్మూకశ్మీర్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చేరినట్లు దర్యాప్తులో తేలింది. ఈ పేపర్ కోసం విద్యార్థుల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం.

## వచ్చే ఏడాది నీట్ ఆన్‌లైన్ పరీక్ష




**లీకేజీని అరికట్టేందుకు చర్యలు**

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్**

**న్యూఢిల్లీ,మే15(నినాదం):** నీట్ పేపర్ లీక్ వ్యవహారం సంచలనం సృష్టించింది. దాంతో మే 3న నిర్వహించిన పరీక్షను రద్దు చేసి, మళ్లీ జూన్ 21న ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడారు. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని వెల్లడించారు. జూన్ 21న నీట్ రీఎగ్జామ్ తేదీ ఖరారైంది. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలపై విచారణకు ఆదేశించాం. ఇప్పటికే ఈ కేసును సీబీఐ విచారిస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం. వారు నష్టపోకూడదనే పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహిస్తున్నాం అని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండేలా చూడటమే మా మొదటి లక్ష్యం. పరీక్ష పారదర్శకంగా నిర్వహించడమే మా ప్రధాన కర్తవ్యం. ఏటా కోటి మందికి ఎన్టీఏ పరీక్షలు నిర్వహిస్తోంది. పేపర్ ఎలా లీక్ అయింది.. ఎవరి నుంచి ఎక్కడికి వెళ్లిందన్న పూర్తి వివరాలు పూర్తి బహిర్గతమవుతాయి. ఈసారి ఎలాంటి పరిస్థితుల్లోనూ మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూసుకుంటాం. రీటెస్ట్ కోసం విద్యార్థులు నచ్చిన నగరాన్ని ఎంచుకోవడానికి వారం రోజులు గడువు ఇస్తున్నాం. జూన్ 14న అడ్మిట్ కార్డులు విడుదల చేస్తాం. నీట్ కోసం మళ్లీ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోన్న వార్తలు చూసి విద్యార్థులు ఆందోళన చెందొద్దని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.

## వీనస్–5 శుక్ర గ్రహపు ఉపరితలంపై అడుగుపెట్టిన దినం



మే 16, 1969... శుక్రగ్రహంపై మానవ రహిత నౌక వీనస్–5 విజయవంతంగా అడుగు పెట్టిన ఆ రోజు, అంతరిక్ష పరిశోధన చరిత్రలో ఒక చారిత్రాత్మక మైలురాయి లాగా నిలిచింది. భూమికి సమీపంగా ఉండే శుక్ర గ్రహం గురించి శాస్త్రీ యంగా లోతైన సమాచారాన్ని పొందాలన్న మానవ ఆశయానికి ఇది ప్రతిఫలంగా నిలిచింది. సోవియట్ యూనియన్ అంతరిక్ష పరిశోధనలో చేపట్టిన వీనస్ ప్రోగ్రాంలో భాగంగా రూపొందించిన వీనస్–5 మిషన్, శుక్రగ్రహ ఉపరితలంపై దిగిన రెండవ విజ యవంతమైన మిషన్‌గా గుర్తింపు పొందింది.1969 జనవరి 5న బైకోనూర్ కాస్మోడ్రోమ్ నుంచి ప్రయాణాన్ని ప్రారంభించిన వీనస్–5 నౌక, సుదీర్ఘ అంతరిక్ష ప్రయాణం తర్వాత మే 16న శుక్రగ్రహ వాతావరణంలోకి ప్రవేశించింది. ఈ మిషన్‌కు ప్రధాన లక్ష్యంగా శుక్ర గ్రహ వాతావరణాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేయడం ఉండగా, పరికరాలుగా బారోమీటర్, థర్మోమీటర్, గ్యాస్ అనలైజర్, మరియు రేడియో కమ్యూనికేషన్ వ్యవస్థలు అమర్చ బడ్డాయి. వీనస్–4 నుంచి వచ్చిన సమాచా రాన్ని అధిగమించేలా, మరింత అధునాతనంగా వీనస్–5 తయారు చేయ బడింది.ప్రధాన నౌక నుంచి విడిపోయిన తరువాత దాదాపు 405 కిలోల బరువు గల ల్యాండింగ్ మాడ్యూల్ ఒక పారాచూట్ ఆధా రంగా శుక్రగ్రహ వాతావరణంలోకి ప్రవేశించి, దాదాపు 53 నిమిషాలపాటు శుక్రగ్రహ వాయు గోళంలో యాత్ర కొనసాగించింది. ఆ సమయంలో వాతావరణం లోని వివిధ పొరల నుంచి విలువైన డేటాను భూమికి పంపింది. క్రమంగా ఉష్ణోగ్రత పెరగడం, వాయు పీడనం తీవ్రమవడం వంటి అంశాలను ఇది నిక్షిప్తంగా నమోదు చేసింది.వీనస్–5 ద్వారా సేకరించిన ముఖ్యమైన సమాచారం ప్రకారం, శుక్ర గ్రహ వాతావరణం 97 శాతాలకు పైగా కార్బన్ దయాక్సైడ్‌తో నిండి ఉన్నదని, ఉపరితల ఉష్ణోగ్రత సుమారు 460 నుంచి 470 డిగ్రీల సెల్సియస్ వరకు ఉండొచ్చని, వాతావరణ పీడనం భూమిపై ఉన్నదానికంటే సుమారు 60 రెట్లు అధికంగా ఉండే అవకాశం ఉన్నదని స్పష్టమైంది. ఈ భారీ వాతావరణ ఒత్తిడి మరియు తాప ఉష్ణోగ్రతల వలన ల్యాండర్ తుది ఉపరితలాన్ని చేరిన తర్వాత ఎక్కువసేపు పనిచేయ లేక పోయింది.అయితే, వీనస్–5 అందించిన 53 నిమిషాల డేటా ద్వారా శుక్రగ్రహం మీద మనకు ఉన్న అవగాహనను విస్తరించడంలో గణనీయమైన పురోగతి సాధించ బడింది. భవిష్యత్ శుక్రగ్రహ మిషన్ల రూపకల్పనకు ఇది మార్గదర్శకంగా నిలిచింది. ఈ మిషన్ విజయం సోవియట్ అంతరిక్ష సాంకేతికతను అంతర్జాతీయంగా గుర్తింపుకు నడిపించడంతో పాటు, మానవ నిర్మిత నౌకలు తీవ్రమైన గ్రహ వాతావరణాల్లో పనిచేసే సామర్థ్యాన్ని స్పష్టంగా నిరూపించింది.వీనస్–5 మిషన్ కేవలం శాస్త్రీయ పరిశోధనకు పరిమితమైనదేగాక, అంతరిక్ష పరిశోధనలో సాంస్కృతిక, రాజకీయ విభాగాలకు కూడ విలువను చేకూర్చింది. ల్యాండర్‌తోపాటు సోవియట్ జాతీయ చిహ్నం మరియు లెనిన్ బాస్–రిలీఫ్‌ను శుక్రగ్రహ ఉపరితలంపై ఉంచడం దీన్ని ఒక రాజకీయ ప్రాతినిధ్య ప్రకటనగా కూడా మార్చింది.ఈ మిషన్ ద్వారా మానవ జిజ్ఞాస శుక్రగ్రహ దాకా విస్తరించ గలదని సాక్షాత్కరించ బడింది. ఇది కేవలం ఒక అంతరిక్ష ప్రయోగం కాదు, ఒక శాస్త్రీయ విజయగాథ. గ్రహాంతర అన్వేషణలో మానవ చరిత్రలో చెరగని ముద్ర వేసిన ఘట్టం. వీనస్–5 ఇచ్చిన సమాచారాన్ని ఆధారంగా తీసుకుని మానవుడు గ్రహాల వైపు చేసే ప్రయాణాన్ని మరింత శాస్త్రీయంగా, గంభీరంగా తీర్చిదిద్దుకునే దిశగా అడుగులు వేసాడు. మే 16, 1969 అనే తేది శుక్ర గ్రహం మీద మానవ అన్వేషణ తొలి వలయాలను వేసిన ప్రత్యేకమైన దినంగా నిలిచి పోయింది. అంతరిక్ష పరిశోధన చరిత్రలో ఈ ప్రయోగం చిరస్థాయిగా చెరగని ముద్ర వేసింది.

**–రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,**
**కాలమిస్ట్ 9440595494**

## పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కృషి



**లక్ష్మణ చందా: మే 15 (నినాదం):** లక్ష్మణచందా మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ గారు శంకుస్థాపన చేశారు. ఇందులో రూ.38 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు తీసుకువచ్చి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కల్పిస్తామని అన్నారు. లక్ష్మణచందా మండలానికి చెందిన ఆయా గ్రామాల 120 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు, ఎంపీ గోడం నగేష్ గారు లబ్ధిదాలకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న తులం బంగారం హామీ ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల్లో అలవికాని బూటకపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు, విద్యార్థులను సైతం ఈ ప్రభుత్వం మోసం చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్నయ్య, నాయకులు అడ్వాల రమేష్, ముత్యం రెడ్డి, గ్రామ సర్పంచ్ ఓస రాజు, డీఈఓ భోజన్న, వీ–ూ సరిత, డిఇ గంగాధర్, ఏఈ ఆంజనేయులు, గ్రామాల సర్పంచ్ లు, బీజేపీ మండల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ గురించి అవగాహన అవసరం

**మే 16**

**జాతీయ డెంగ్యూ దినోత్సవం**



ప్రతి సంవత్సరం మే 16న భారత దేశంలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం దేశవ్యాప్తంగా ప్రజల్లో డెంగ్యూ జ్వరం గురించి అవగా హన పెంచడం, నివారణ చర్యలను ప్రోత్సహించడం, అలాగే ఈ వ్యాధి యొక్క ప్రమాదకర తీవ్ర తను గుర్తించి సకాలంలో చికిత్స తీసుకోవాలన్న సందేశాన్ని కలిగించడం. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయి.డెంగ్యూ, డెంగ్యూ వైరస్ వల్ల కలిగే వైరల్ జ్వరం. ఇది ముఖ్యంగా ఏడిస్ ఈజిప్టి మరియు ఏడిస్ ఆల్బోపిక్టస్ అనే దోమల ద్వారా వ్యాపిస్తుంది. వర్షాకాలం ప్రారంభమైన తర్వాత నీటి నిల్వలు పెరిగిన నేపథ్యంలో ఈ దోమల ఉత్పత్తికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పడి, డెంగ్యూ వ్యాప్తికి కారణమవుతున్నాయి. ఇటీవల జనాభా పెరుగుదల, వాతావరణ మార్పుల కారణంగా దేశ వ్యాప్తంగా డెంగ్యూ కేసులు ఏడు రోజూ పెరిగి పోతున్నాయి. ఇది ఇప్పుడు ఒక పెద్ద ప్రజా ఆరోగ్య సమస్యగా మారింది. డెంగ్యూ లక్షణాలలో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక భాగంలో నొప్పి, శరీరంలో ఎరుపు మచ్చలు, వాంతులు, రక్తస్రావం వంటి లక్షణాలు ఉంటాయి. కొంత మందిలో ఈ జ్వరం తీవ్రమైన రూపంలోకి మారి, రక్తపోటు తక్కువ కావడం, అంతర్గత రక్తస్రావం వంటి పరిస్థితులకు దారి తీయగలదు. అంతుచిక్కని ముప్పుగా మారే ఈ వ్యాధిని ఎదుర్కోవాలంటే ముందుగానే గుర్తించడం, జాగ్రత్త చర్యలు తీసుకోవడం చాలా అవసరం.డెంగ్యూ నివారణకు వ్యక్తిగత, కుటుంబ, సామాజిక స్థాయిలో చర్యలు అత్యంత అవసరం. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడడం, దోమలు ఉత్పత్తి అయ్యే తాత్కాలిక నీటి నిల్వలను తొలగించడం, వారానికి ఒక రోజు డ్రై డే పాటించి నీటి పాత్రలను ఖాళీ చేయడం వంటి చర్యలు చాలా ప్రభావ వంతంగా ఉంటాయి. దోమల కాటు నుండి రక్షణ కోసం పూర్తిగా శరీరాన్ని కప్పే బట్టలు ధరించడం, దోమ లు నివారించే కాయిల్‌లు, క్రీములు వాడటం, దోమ తెరలు ఏర్పాటు చేయడం వంటి ప్రతిరక్షణ చర్యలు కూడా కీలకం.ఈ దినోత్సవాన్ని పురస్క రించుకుని దేశ వ్యాప్తంగా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ప్రజల్లో డెంగ్యూపై చైతన్యం కలిగించేందుకు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తాయి. ముఖ్యంగా పోస్టర్లు, కరపత్రాల పంపిణీ, ప్రజలతో సమావేశాలు, ర్యాలీలు, డెంగ్యూ నివారణపై ప్రదర్శనలు జరుగుతాయి. ఆరోగ్య శాఖ డెంగ్యూ పట్ల ముందస్తుగా చర్యలు తీసుకునేలా జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిఘా వ్యవస్థను బలోపేతం చేస్తోంది.ఈ సంవత్సరం జాతీయ డెంగ్యూ దినోత్సవం థీమ్ Clean Surroun dings, Healthy Livingగా ప్రకటించ బడింది. దీని ద్వారా ప్రజలందరూ ముందస్తు జాగ్రత్తలు పాటించడం, తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, ఆరోగ్యకరమైన జీవన శైలిని పాటించడం ద్వారా డెంగ్యూను నివారించ గలమన్న సందేశం నొక్కి చెబుతోంది.డెంగ్యూ నివారణ ప్రభుత్వది మాత్రమే బాధ్యత కాదు. ప్రతి ఇంటి స్థాయి నుంచి సామూహిక స్థాయికి, ప్రతి వ్యక్తి నుంచి సమాజం వరకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించి నప్పుడే డెంగ్యూపై విజయం సాధించగలం. మే 16న జరిగే జాతీయ డెంగ్యూ దినోత్సవం కేవలం ఒక ఆరోగ్య దినోత్సవంగా కాకుండా, సమిష్టిగా తీసుకోవాల్సిన కార్యాచరణ దిశగా మారాలని ఆశిద్దాం.

**–రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,**
**కాలమిస్ట్ 9440595494**

## వరి ధాన్యాన్ని పరిశీలించిన తహసీల్దార్ రవీందర్



**వికారాబాద్, మే 15(నినాదం):** రైతులు పండించిన వరి ధాన్యంను నిల్వ చేసుకునేందుకు రైతు వేదికలను వినియోగించుకోవాలని తాసిల్దార్ రవీందర్ సూచించారు. శుక్రవారం జిల్లా పరిధిలోని మోమిన్ పేట మండలం మేక వనంపల్లి, గ్రామంలో వరిధాన్యంను డి.ఎస్.పి అంజయ్య తో పాటు కలిసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకువచ్చే, ధాన్యం లో, 17శాతం శాతం తేమ ఉండాలని సూచించారు. రైతులు నాణ్యమైన, శుభ్రమైన ధాన్యాన్ని తీసుకురావాలని, అదేవిధంగా కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా సహకరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్, సిఐ,జి .వెంకట్ ఏవో రామకృష్ణారెడ్డి .ఎస్సై భరత్ భూషణ్, ఆర్ ఐ గోవర్ధన్, ఏఈఓ చంద్రిక, గ్రామ సర్పంచ్ తనయుడు క్రాంతి కుమార్, సోను సింగ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ఇంధన ధరలను రద్దు చేయండి

### అంధకార స్థితిలోకి ప్రజలను నెట్టివేయడం ప్రభుత్వాలకు తగదు


### ఐఎఫ్టియు జాతీయ కార్యదర్శి షేక్షావలి డిమాండ్



**జవహర్‌నగర్, మే 15 (నినాదం):** పెంచిన ఇంధన ధరలను వెంటనే రద్దు చేయాలని అంధకార స్థితిలోకి ప్రజలను నెట్టివేయడం ప్రభుత్వాలకు తగదని ఐఎఫ్టియు జాతీయ కార్యదర్శి షేక్షావలి డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిన పెట్రో పెంపు ధరలను వెంటనే రద్దు చేయాలని ఐఎఫ్టియు జాతీయ కార్యదర్శి షేక్షావలి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ 147 కోట్ల మంది భారత దేశ ప్రజలను అంధకారంలోకి నెట్టివేసే పెట్రోల్ డీజిల్ ధరల పెంపు దుర్మార్గమైన ప్రజా వ్యతిరేకమైన చర్య అని తెలిపారు. పాశ్చాత్య దేశాలలో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో ఏర్పడిన సంక్షోభం వలన ఆయిల్ కంపెనీలు చేపట్టిన నిర్ణయంలో భాగమే పెట్రోల్ ధరల పెంపు అని కేంద్ర ప్రభుత్వం అనడాన్ని తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ స్థాయిలో ఆయిల్ చమురు సంక్షోభంలో పడడానికి అమెరికా డోనాల్డ్ ట్రంప్ ఇజ్రాయిల్ నేతన్య లు కారణమని, ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిన వెంటనే ఇలాంటి అప్రజాస్వామ్యక చర్యల విధానాలతో దేశ ప్రజలను ఇంకా త్యాగాలకు సిద్ధపడాలని చెప్పడం శోచనీయమన్నారు. ఇప్పటికే ఏఐ టెక్నాలజీ వలన అనేక సాఫ్ట్వేర్ కంపెనీలలో పని చేస్తున్న ఉద్యోగులను ఇంటికి పంపిస్తున్నారని ఇంకా కొందరి ఉద్యోగస్తులకు వారి ఉద్యోగ భద్రత గాలిలో దీపంలా ఊగిసలాడుతుందని అన్నారు. ఆత్మహత్యలు అర్ధాకలి పస్తులు చాలీచాలని విద్య ఉద్యోగం ఉపాధి సౌకర్యాలు వేతనాలు లేక తల్లడిల్లి పోతున్న ప్రజానీకంపై పెట్రోల్ పెంపు మోయలేని పెను భారం అన్నారు. ఇప్పటికే పెరిగిన నిత్యవసరలతోపాటు ప్రజలు అల్లాడిపోతున్నారని దీనికి తోడు పెట్రో ధరలతో ఇతర వస్తువుల ధరలు అమాంతం పెరిగి ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బతీస్తాయని గుర్తు చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని కోరారు.

## ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డ



**పటాన్చెరు, మే 15 (నినాదం):** నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో గల లేక్ వ్యూ కాలనీలో శుక్రవారం రక్షిత మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో నూతన బోర్లు, ట్యాంకర్లు సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ, జలమండలి జిఎం శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం శివ, ఇంజనీరింగ్ డిఈ వెంకటరమణ, కాలనీ అధ్యక్షుడు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి సంస్థాగత ఎన్నికలు అత్యంత కీలకం

### బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశాలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి





**అల్వాల్, మే15 (నినాదం):** అల్వాల్ సర్కిల్ 192 టెంపుల్ అల్వాల్193 వెంకటాపురం డివిజన్‌లలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ సంస్థాగత ఎన్నికల భాగంగా విస్తృత స్థాయి సమావేశాలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశాలకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ నందికంటి శ్రీధర్, వీరేశం యాదవ్, ఆనంద్, జేపీసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, ఖలీల్, అరుణ్ రావు తదితరులు హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి సంస్థాగత ఎన్నికలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. డివిజన్ స్థాయి కమిటీలను సమర్థవంతంగా ఏర్పాటు చేసి పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దాలని సూచించారు.సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి, ప్రతి ఇంటికి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సర్ ప్రక్రియలో ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండి ఓటర్ల హక్కులను కాపాడాలని సూచించారు.సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే, వాటిని గౌరవిస్తూ తగిన నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మల్కాజ్‌గిరి అభివృద్ధి కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేయిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలపర్చేందుకు కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ రుసుములను ప్రకటించారు. సాధారణ సభ్యత్వం రూ.10/- కాగా, క్రియాశీలక సభ్యత్వం రూ.50/-గా నిర్ణయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, పరమేష్, శరణ గిరి, యాదగిరి గౌడ్, శ్రీధర్ గౌడ్, విజయ్ శేఖర్, హనుమంత్, వి.ఎన్. రాజు, జార్జ్, లింగా రెడ్డి, శ్రీనివాస్, సురేష్, రాజు, వెంకటరమణ, రామానుజన్, అరవింద్, విశాల్, విద్యాసాగర్, అమూల్, సింథిల్, ప్రేమ్, హనుమంతు, జస్వీర్ సింగ్, ఆరిఫ్ రెహ్మత్ ఖాన్, సాజిద్, ప్రశాంత్, అరుణ్, సుధీర్, జామ మహేందర్, అంజయ్య, వెంకటేష్, మహేష్, మాధవి, అనురాధ, నందిని, నిర్మల తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాలను విజయవంతం చేశారు.

### తెలంగాణ పోలీస్ అకాడమీతో..

## గీతం కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ అవగాహన ఒప్పందం



**పటాన్చెరు, మే 15(నినాదం):** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి) శుక్రవారం రాజా బహద్దూర్ వెంకట్ రామిరెడ్డి (ఆర్బీవీఆర్ఆర్) తెలంగాణ పోలీసు అకాడమీతో అవగాహనా ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. విద్యా సంస్థలు, చట్ట అమలు సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేస్తూ కుదుర్చుకున్న ఈ ఎంవోయూ పత్రాలను పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్త్, గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ లాంఛనంగా పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఆ ఇద్దరు ప్రముఖులు మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యాన్ని స్వాగతించారు. విధాన పరిశోధన, పరిపాలన అధ్యయనాలు, నాయకత్వ అభివృద్ధి, సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహించడంలో పోలీసు శిక్షణా సంస్థలు, విద్యా సంస్థల మధ్య సహకార కార్యక్రమాల ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు.ప్రజా విధానం, పరిపాలన, నాయకత్వం, చట్ట అమలు పద్ధతులు వంటి కీలక రంగాలలో జ్ఞాన మార్పిడిని సులభతరం చేయడం, సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ భాగస్వామ్యం యొక్క లక్ష్యం. ఈ సహకారంలో భాగంగా, రెండు సంస్థలు కలిసి పోలీసు అధికారులు, సిబ్బంది కోసం శిక్షణా కార్యక్రమాలు, కార్యశాలలు, చర్చాగోష్ఠులు, సమావేశాలను నిర్వహిస్తాయి. పోలీసు అకాడమీలోని శిక్షణా కార్యక్రమాలకు కె.ఎస్.పి.పి. అధ్యాపకులు తమ విద్యా నైపుణ్యాన్ని అందిస్తారు. అదే సమయంలో ఈ అవగాహన ఒప్పందం అధ్యాపకులు, నిపుణులు, వనరుల వ్యక్తుల మార్పిడికి కూడా వీలు కల్పిస్తుంది. ఈ సహకారం సైబర్ చట్టం, సైబర్ భద్రత, మానవ హక్కులు, రాజ్యాంగ చట్టం, ప్రజా విధానం, పరిపాలన, నాయకత్వం, నిర్వహణ వంటి కీలక రంగాలపై దృష్టి సారిస్తుంది. ఈ చొరవ, వృత్తిపరమైన విద్యను బలోపేతం చేయడానికి, సమకాలీన పరిపాలన, పోలీసింగ్ సవాళ్లకు అంతర్-విషయ విధానాలను ప్రోత్సహించడానికి ఉన్న ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. తొలుత, తెలంగాణ పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఇన్-సర్వీస్) జి.కవిత స్వాగతోపన్యాసం చేస్తూ, వృత్తి విద్యాభ్యాసం, ప్రజా విధాన భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో సంస్థాగత భాగస్వామ్యాల ప్రాముఖ్యతను ప్రధానంగా ప్రస్తావించారు. తెలంగాణ పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఓడీ) పి. శ్రీరామమూర్తి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమానికి కె.ఎస్.పి.పి. తరపున జనరల్ మేనేజర్ (ప్రోగ్రామ్స్) శివాంగి శర్మ, ప్రోగ్రామ్స్ మేనేజర్ (ఎంపీపీ) శివాంగి పాండే తదితరులు హాజరయ్యారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీ సుదర్శన నరసింహ మహాయాగం



**పటాన్చెరు, మే 15(నినాదం):** నీలం మధు - కవిత దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ లోని ఆయన నివాసంలో నిర్వహించిన శ్రీ సుదర్శన నరసింహ హవన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. లోక కల్యాణార్థం, ఆయురారోగ్య ఐశ్వర్య సిద్ధి కోసం చేపట్టిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 గంటలకు వేద పండితుల మంత్రోచ్చారణలతో ఘనంగా ప్రారంభమైంది. శాస్త్రోక్తంగా సాగిన ఈ మహోత్సవంలో భాగంగా తొలుత ఏ కార్యమైనా విఘ్నాలు లేకుండా సాగాలని కోరుతూ విశ్వక్సేన ఆరాధనను నిర్వహించారు. అనంతరం పూజా ద్రవ్యాలను, ప్రాంగణాన్ని పవిత్రం చేస్తూ పుణ్యాహవాచనం జరిపారు. ఈ వేడుకలో ప్రధాన ఘట్టమైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి అభిషేకం నేత్రపర్వంగా సాగింది. పంచామృతాలు, పవిత్ర జలాలతో స్వామివారిని అభిషేకించిన వేద పండితులు, అనంతరం ప్రధాన కుంభారాధన నిర్వహించి దైవ శక్తిని కలశంలోకి ఆహ్వానించారు. కార్యక్రమ పరాకాష్టగా శ్రీ సుదర్శన నరసింహ మహా యాగాన్ని వైభవంగా తలపెట్టారు. హోమ గుండంలో హవిస్సులను సమర్పిస్తూ, లోకంలోని సకల పీడలు తొలగి శాంతి సౌఖ్యాలు వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు చేశారు. తమ వివాహ వార్షికోత్సవం రోజున ఆధ్యాత్మిక మార్గంలో ఈ యాగం నిర్వహించిన నీలం మధు - కవిత దంపతులను విచ్చేసిన అతిథులు, బంధుమిత్రులు అభినందించారు.

### డిగ్రీ కళాశాలలో ఘనంగా

## గ్రంథాలయ జ్ఞానోత్సవం

### ప్రతిభ గల విద్యార్థులకు సన్మానం




**దుబ్బాక, మే 15 (నినాదం):** దుబ్బాకలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా కళాశాలలో "గ్రంథాలయ జ్ఞానోత్సవం" "హై పర్ఫార్మింగ్ స్టూడెంట్స్ ఫెలిసిటేషన్" కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. భవాని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో గ్రంథాలయాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం, విలువలు, విశ్లేషణాత్మక ఆలోచనా విధానం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజూ కొంత సమయాన్ని గ్రంథాలయంలో గడిపి తమ జ్ఞానాన్ని విస్తరించుకోవాలని సూచించారు. అలాగే విద్యా, సాంస్కృతిక, పోటీ పరీక్షలు మరియు ఇతర రంగాలలో ప్రతిభ కనబరిచిన హై పర్ఫార్మింగ్ విద్యార్థులను ఈ సందర్భంగా ఘనంగా అభినందించి సత్కరించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థుల్లో ఉత్తమ ప్రతిభ వెలుగులోకి వస్తుందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్యాంసుందర్ మాట్లాడుతూ విద్యా వారోత్సవాల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తి, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పోటీ తత్వం పెంపొందుతాయని తెలిపారు. గ్రంథాలయం అనేది విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకమని, పుస్తకాలు మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే నిజమైన మిత్రులని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులకు గ్రంథాలయ వినియోగం, పోటీ పరీక్షల ప్రాధాన్యత, సమయపాలన, విద్యా లక్ష్యాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమం ముగింపులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి, ఉన్నత విద్యలో సీట్లు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. భవాని చేతుల మీదుగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## కేంద్ర సర్కార్ నిర్ణయాలు సామాన్యుల పాలిట శాపం

### ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి




**ఎల్ బినగర్, నినాదం:** పేదల సంక్షేమం మరిచి, అడుగడుగునా ఆర్థికంగా అణిచివేసే విధంగానే పదేళ్ల మోదీ పాలన ఉందని ఎల్ బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ విమర్శించారు. శుక్రవారం ఎల్ బినగర్ చౌరస్తాలో డీజిల్, పెట్రోల్ ధరలను పెంచుతూ ప్రజలపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా బిఆర్ఎస్ భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అడ్డు అదుపు లేకుండా పెంచుతున్న పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా ప్రజల తరపున ఈ నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. పెరుగుతున్న ఇంధన ధరల వల్ల సామాన్య ప్రజల జీవనం తీవ్రంగా దెబ్బతింటోందని, కేంద్ర ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. ఇలాంటి అన్యాయ ధరల పెంపులను అడ్డుకునేందుకు ప్రజలను చైతన్యవంతం చేస్తూ భవిష్యత్తులో కూడా ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ చైర్మన్లు, నియోజకవర్గ సీనియర్ నాయకులు, పలు డివిజన్ల అధ్యక్షులు,మహిళ అధ్యక్షురాళ్లు, ఉద్యమకారులు, యువ నాయకులు, మహిళా నాయకులు, వివిధ విభాగాల అనుబంధ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జ్ఞాన వికాసానికి పఠన సంస్కృతికి గ్రంథాలయాలు ఆలంబనలు

### ఎడ్యుకేషన్ వీక్‌లో భాగంగా ఘనంగా లైబ్రరీ డే

### గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాసరెడ్డి



**మేడ్చల్ కలెక్టరేట్, మే 15 (నినాదం):** జ్ఞాన వికాసానికి పఠన సంస్కృతికి ఆలంబనలుగా గ్రంథాలయాలు నిలుస్తున్నాయని మేడ్చల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరు శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నివేదిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో లైబ్రరీ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ జ్ఞాన వికాసానికి పఠనా సంస్కృతికి గ్రంథాలయాలు ఉపయోగితాలన్నారు. కార్యక్రమం ప్రారంభంలో అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన వివిధ పుస్తకాలను సందర్శించి అక్కడ అందుబాటులో ఉన్న పోటీ పరీక్షల పుస్తకాలు సాహిత్య గ్రంథాలు చరిత్ర విజ్ఞానం తదితర పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు సమాజానికి విజ్ఞాన కేంద్రాలనీ పుస్తక పఠనం మనిషిలో జ్ఞానాన్ని ఆలోచన శక్తిని పెంపొందిస్తుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు ఉద్యోగులు గ్రంథాలయ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చునని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఉద్యోగులు పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారికి విజయ కుమారి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు యాదవ్, మండల విద్యాధికారి బాబు సింగ్, గ్రంథాలయ సిబ్బంది రాఘవేంద్ర, ప్రణాళిక విద్యాశాఖ సిబ్బంది విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


## జనగణనకు సహకరించండి



**రాజేంద్రనగర్,మే 15 (నినాదం):** జనగణన ప్రక్రియకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి కోరారు. శుక్రవారం మణికొండ కేపీఆర్ కాలనీలోని ఆయన నివాసంలో ఎన్యుమరేటర్లు రామకృష్ణ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీమతి కొండకల్ల లక్ష్మమ్మ దంపతుల కుటుంబ వివరాలను సేకరించారు. గండిపేట మండల విద్యా అధికారి నిరంజన్ ఈ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించి, వివరాల నమోదుపై ఎన్యుమరేటర్లకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ "జనగణన అనేది కేవలం అంకెల సేకరణ కాదు, ఇది దేశ భవిష్యత్తు ప్రణాళికలకు పునాది. ఎన్యుమరేటర్లు అడిగే వివరాలను ప్రజలు ఖచ్చితంగా తెలియజేసి ప్రభుత్వానికి సహకరించాలి" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు ఇమ్రాన్ ఆలి, రజిని, లక్ష్మి తదితరులు పాల్గొని వివరాలను నమోదు చేసుకున్నారు.

## గ్రేడ్‌ల విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

### సుంకోజి ప్రవీణ్ కుమార్, సిద్దిపేట జిల్లా దిశ కమిటీ బోర్డ్ మెంబర్



**దుబ్బాక మే 15 (నినాదం):** రైతులు ఎన్నో ఆశలతో, అప్పులు చేసి, ఎండా వానలను లెక్కచేయకుండా పంటలు పండిస్తున్నప్పటికీ, ధాన్యం అమ్ముకునే సమయంలో మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిద్దిపేట జిల్లా దిశ కమిటీ బోర్డ్ మెంబర్ సుంకోజి ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు వ్యవసాయ పెట్టుబడి ఖర్చులు రోజురోజుకు పెరుగుతుండగా, మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో ఆలస్యం, మిల్లర్ల నిర్లక్ష్యం, గ్రేడ్‌ల పేరుతో కోతలు విధించడం రైతులను ఆర్థికంగా మరింత దెబ్బతీస్తోందన్నారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని తేమ, రంగు, గ్రేడ్ పేర్లతో తిరస్కరించడం అన్యాయమని, అదే ధాన్యాన్ని తర్వాత మిల్లర్లు తీసుకుంటున్న పరిస్థితి రైతుల్లో అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ట్రాక్టర్లు, లారీలు రోజుల తరబడి నిలిపివేయడం వల్ల రవాణా ఖర్చులు పెరిగిపోతున్నాయని, రైతులు రాత్రింబవళ్లు ధాన్యం వద్దే కాపలా కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తాగునీరు, టెంట్లు, హమాలీల వంటి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేకపోవడం బాధాకరమని విమర్శించారు.ఐకేపీ కేంద్రాల్లో టోకెన్లు ఇచ్చినప్పటికీ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు రోజుల తరబడి ఎదురు చూడాల్సి వస్తోందని పేర్కొన్నారు. అధికారులు రైతుల పట్ల మరింత బాధ్యతగా వ్యవహరించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రైతులకు పూర్తిగా అందేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోళ్లలో గ్రేడ్‌ల విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు దేశానికి అన్నం పెట్టే వ్యక్తి అని, అలాంటి రైతునే కొనుగోలు కేంద్రాల వద్ద అవమానించడం చాలా బాధాకరమని అన్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## చివరి మజిలీని గౌరవప్రదంగా నిర్వహించేలా సదుపాయాలు కల్పిస్తాం

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 128 - చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లోని వైకుంఠధామం అభివృద్ధి పనులలో భాగంగా వైకుంఠ ధామంలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకుంఠ ధామాల అభివృద్ధి ద్వారా ప్రతీ ఒక్కరి జీవితంలోని చివరి మజిలీని గౌరవప్రధంగా నిర్వహించేలా చేపట్టవలసిన ప్రహరీ గోడ, వాష్ రూమ్‌ల నిర్మాణం, వాచ్మెన్ రూమ్, దహన వాటికల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ, భగత్ సింగ్ వైకుంఠ ధామం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దేగల కృష్ణమూర్తి, సెక్రటరీ రెక్కి ప్రేమ్ కుమార్, సీనియర్ నాయకులు విద్యా సాగర్, లక్ష్మారెడ్డి, సాగర్ రావు, సత్యనారాయణ, సాంబయ్య, ఈకే శ్రీశైలం యాదవ్, సామ్రాట్, వరప్రసాద్, మురళి, మహిళా నాయకురాలు మెహరున్నిసా బేగం తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

### మాజీ హోంమంత్రి జానారెడ్డిని కలిసిన గుజ్జ సత్యం



**ఎల్ బినగర్, నినాదం:** బీసీ హాస్టళ్ల పెండింగ్ బిల్లులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ హోంమంత్రి కె. జానారెడ్డిని కలిసిన బీసీ ప్రతినిధుల బృందం, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి విద్యార్థుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని ప్రభుత్వానికి సూచించాలని కోరింది. ఓబీసీ సెల్ నేషనల్ ఇన్‌చార్జ్ కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ, బడుగు వర్గాల విద్యపై నిర్లక్ష్యం సామాజిక న్యాయానికే దెబ్బ అని వ్యాఖ్యానించారు.

# సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్



**నల్లగొండ ప్రతినిధి మే 15( నినాదం):** భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జనగణన--2027 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో స్వయంగా జనగణన స్వీయ గణన ప్రక్రియలో పాల్గొని కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రజలు కూడా ఎన్యూమరేటర్లకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ప్రభుత్వ అధికారులుగా గుర్తింపు కార్డులతో వచ్చే ఎన్యూమరేటర్లకు సరైన సమాచారాన్ని అందించి జనగణన విజయవంతానికి తోడ్పడాలని కోరారు. ప్రజలు అందించే వ్యక్తిగత సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని, ఆ వివరాలను ఇతర ప్రయోజనాల కోసం వినియోగించడం జరగదని స్పష్టం చేశారు. ఎటువంటి సందేహాలు లేకుండా నిజమైన సమాచారాన్ని నమోదు చేయాలని కోరారు. తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల ప్రభుత్వ ప్రణాళికల అమలుపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని తెలిపారు. జనగణన పేరుతో మోసాలకు పాల్పడే సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఇంటి వద్దకు వచ్చే అధికారిక ఎన్యూమరేటర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం వివరాలు, ఓటీపీలు లేదా పాస్‌వర్డ్‌లు అడగరని తెలిపారు. అలాంటి వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు. జనగణన పేరుతో ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు పంపుతూ వ్యక్తిగత సమాచారం లేదా బ్యాంక్ వివరాలు అడిగే మోసగాళ్లను నమ్మవద్దని హెచ్చరించారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా మోసపూరిత కాల్స్ ఎదురైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు ఏం.డి ఉస్మాన్, మారోజు మల్లిక్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గృహ నిర్మాణ శాఖ సమీక్షా సమావేశం

### పాల్గొన్న హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు



**హన్మకొండ,మే15, (నినాదం):** తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, గృహ నిర్మాణ ప్రగతిపై శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశంలో మంత్రులు ధనసరి సీతక్క, కొండా సురేఖ గార్లు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని కీలక విషయాలను లేవనెత్తారు.గత 15 సంవత్సరాలకు పైగా నిరంతరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో బలమైన పరిచయాలు, ప్రజాదరణ కలిగి ఉండటం, ప్రజా సమస్యలపై తనకున్న అవగాహనను వివరించారు. నిరంతరం పార్టీ కోసం, ప్రజల కోసం శ్రమిస్తున్న క్షేత్రస్థాయి కార్యకర్తలు, నిరుపేదల అవసరాలను గుర్తించి, తనకు కూడా ప్రత్యేక కోటా ద్వారా కొన్ని ఇండ్లను కేటాయించాలని, తద్వారా నిజమైన లబ్ధిదారులకు మరింత వేగంగా న్యాయం చేసే అవకాశం ఉంటుందని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## సమ్మర్ క్యాంప్, రెమెడియల్ సద్వినియోగం

### ఎంఈఓ ధర్మనాయక్



**మిర్యాలగూడ మే 15 (నినాదం):** మిర్యాలగూడ పట్టణంలోని పీఎం శ్రీ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నసమ్మర్ క్యాంప్, ఎస్ఎస్సి విద్యార్థుల,రెమడియల్ తరగతులను శుక్రవారం మిర్యాలగూడ మండల విద్యాధికారి డి ధర్మానాయక్ సందర్శించారు. సమ్మర్ క్యాంపులో విద్యార్థులు వివిధ రకాలైన క్యారం బోర్డ్స్, చెస్ ,రింగ్ బాల్, డ్రాయింగ్, ఎంబ్రాయిడరీ అల్లికలు మొదలైన అనేక రకాలైన కార్యక్రమాలను విద్యార్థులకు నేర్పిస్తున్నారు.ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమిడీయల్ తరగతులను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందిస్తున్నారు. ఈ అవకాశాలను విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసం, స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

### ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్



**మిర్యాలగూడ మే 15( నినాదం):** క్రీడలు మానసిక ఉల్లాసం, స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఎన్ వి ఆర్ ట్రస్ట్, బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత క్రీడా శిక్షణ శిబిరం లో క్రీడాకారులకు కిట్స్ పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరం నిర్వహించటం చాలా సంతోషకర విషయం ఈ క్యాంపులో 250 టీషర్ట్స్ ప్రతిరోజు 5000 రూపాయల అల్పాహారం క్రీడాకారులకు ఇవ్వడం చాలా గర్వకారణం ఫౌండేషన్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి ఎంత ఎత్తు ఎదిగిన ఒక క్రీడాకారుడుగా ఇట్లాంటి కార్యక్రమాలు చేయడం చాలా అభినందించగల విషయమని అన్నారు. క్రీడాకారులు ప్రతినిత్యం ప్రాక్టీస్ చేస్తూ జాతీయ స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు క్రీడాకిట్ల దాత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఆరో వార్డు కౌన్సిలర్ అడావత్ అశోక్, కౌన్సిలర్ సైదులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజారుద్దీన్, 25 వ వార్డు కాంగ్రెస్ ఇన్చార్జి జానకిరామ్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గుడిపాటి కృష్ణ :ఆర్గనైజర్ కన్యబోయిన వెంకటేశ్వర్లు యాదవ్ ఫిజికల్ డైరెక్టర్ కోచస్ నాగరాజు గడగోజు అశోక చారి భీమేష్ లక్ష్మణ్ సతీష్ మహేష్ జనార్దన్ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్ బిఎల్ఆర్ బ్రదర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతమైన గ్రామీణ ఉపాధి సమ్మె




**అమరచింత, మే 15, (నినాదం):** వీబిజిరామ్.చట్టం రద్దు చేయాలనీ కోరుతూ దేశ వ్యాప్తంగా జరిగిన సమ్మెలో భాగంగా కొంకని వానిపల్లి లో గ్రామపంచాయతీఎదుట ధర్నా నిర్వహించి కార్యదర్శి మోహన్ కు పామిరెడ్డి పల్లి కార్యదర్శి షార్పొద్దీన్ కువినతి పత్రశీ లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయకార్మిక జిల్లా అధ్యక్షులు యస్. అజయ్ అమరచింత మండలఅధ్యక్షులు కె. శంకర్ లు మాట్లాడుతూ జులై 1నుంచి వీబిజి రామ్ కొత్త చట్టం అమలు ను విరమించు కోవాలని పాత చట్టాన్ని నేకొనసాగించాలని డీమాండ్ చెశారు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని రోజు కూలి 600ఏడాదికి 200పనిదినాలు కల్పించాలని కోరారు రెండు పుట్టాల ఫోటో కాప్చర్ ను రద్దు చేయాలనీ డీమాండ్ చేశారు ఫీల్డ్ అసిస్టెంట్ లను ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించి కనీసవేతనం నెలకు 26000ఇవ్వాలని కోరారు ఉపాధి సిబ్బంది 4నెలల వేతనాలు ఇవ్వాలని సూచించారు.పని ప్రదేశం లో టెంటు మంచినీటి వసతి ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చెశారు ఈ కార్యక్రమం లో మహేష్.మోహన్. రాజు భాగ్యమ్మ శ్రీను దేవేందర్గొల్లరాజు శారద అలివేల వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

## ఐస్ తయారీ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు

### నిబంధనలు పెంచకుంటే కఠినచర్యలు

### జిల్లా ఆహార భద్రత అధికారి శివ శంకర్ రెడ్డి



**నల్లగొండ ప్రతినిధి మే 15( నినాదం):** ఐస్ తయారీ యూనిట్ల నిబంధనలను పాటించకుంటే కఠిన చర్యలు ఉంటాయి . జిల్లా ఆహార భద్రత అధికారి ఎన్. శివ శంకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని ఐస్ తయారీ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తనిఖీల్లో పలు యూనిట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టం--2006 ప్రకారం అవసరమైన ఆహార లైసెన్స్ లేకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఐస్‌ను నేరుగా ఆహార పదార్థంగా ఉపయోగించకపోయినా, చేపలు, పండ్లు, మాంసం వంటి ఆహార పదార్థాలతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉండేందున ఆహార భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని చెప్పారు.బాహ్య వినియోగం కోసం మాత్రమే అనే బోర్డులు ప్రదర్శించకపోవడం, ఆర్వో ప్లాంట్లలో యూవీ ట్రీట్‌మెంట్ వ్యవస్థ లేకపోవడం, ఆర్వో నీటి నిర్వహణ రిజిస్టర్లు, ఐస్ సరఫరా వివరాలు, ఉత్పత్తి రికార్డులు నిర్వహించకపోవడం గుర్తించారు. నీటి నాణ్యత పరీక్ష నివేదికలు, మైక్రోబయోలాజికల్ టెస్ట్ రిపోర్టులు కూడా చూపించలేకపోయినట్లు తెలిపారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టం--2006 ప్రకారం నిర్దిష్ట కాల వ్యవధిలో మైక్రోబయోలాజికల్ పరీక్షలు నిర్వహించడం తప్పనిసరి అని సూచించారు.

## ప్రైవేట్ పాఠశాలల కన్నా దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



**కమలాపూర్ మే 15 (నినాదం):** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో భాగంగా మాదన్నపేట ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాది పనులు నిర్వహిస్తున్న ప్రదేశం వద్దకు వెళ్లి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కత్తి రమేష్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక , ఉన్నత పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచవలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన నిర్వహిస్తున్నారని తెలిపారు.ఉదయం ఒక గంట సాయంత్రం ఒక గంట ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారని అన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు వచ్చాయన్నారు. ఉపాధ్యాయులు గుణాత్మకమైన విద్యాబోధన చేసే విధంగా కృషి చేస్తానన్నారు. పాఠశాలకు హితోదికంగా సహాయం అందిస్తున్న గంగు ప్రభాకర్ రావు గారిని గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రధానోపాధ్యాయులు వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మకమైన తో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా విద్యాబోధన చేస్తామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు పంపించి డబ్బులు వృధా చేయకూడదని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి ఖర్చులు ఉండవని ఫలితాలు ఎక్కువగా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నగేష్,ఉపాధ్యాయులు గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గృహ గణన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

### కమిషనర్ శ్రీనివాస్




**మిర్యాలగూడ మే 15 (నినాదం):** జనగణన 2027 గృహ గణన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ కోరారు. మిర్యాలగూడ పట్టణంలో జరుగుతున్న గృహ గణన ను శుక్రవారం పలు వార్డుల్లో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వార్డ్ నెం. 7,8,10లలో కమిషనర్ శ్రీనివాస్ నేరుగా పర్యటించి ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్ల పనితీరును పరిశీలించారు. గృహ గణనను ప్రజలంతా సహకరించాలన్నారు. సమగ్ర సమాచారం అందజేయాలన్నారు. కమిషనర్ వెంట మున్సిపల్ అధికారి శంకర్ ఉన్నారు.

## ఆదర్శ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

**కమలాపూర్ మే 15 (నినాదం):** తెలంగాణ ఆదర్శ పాఠశాల,జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరపు ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని పాఠశాల ప్రిన్సిపాల్ జి అనిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (2026-27) ప్రవేశాల కొరకు ప్రకటన విడుదల చేయబడిందన్నారు.ఆన్‌లైన్ దరఖాస్తులు మీ సేవలో ఈ నెల13 నుండి 25 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితా 27న సంస్థ నోటీసు బోర్డుపై ప్రదర్శిస్తామన్నారు. ధృవపత్రాల ధృవీకరణ ,ప్రవేశ ప్రక్రియ పూర్తి చేయడం 28 నుండి 30 వరకు జరుగుతుందన్నారు. సీట్ల కేటాయింపు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలోని మెరిట్ , రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా జరుగుతుందన్నారు ఉంటుంది.ఎంపికైన విద్యార్థినులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య, 100 మంది బాలికలకు బాలికల హాస్టల్‌లో ఉచిత ప్రవేశం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్‌బుక్‌లు, ఈఏపీసీఈటీ/నీట్ కోచింగ్, ఫిజిక్స్ వల్లా ఖాన్ అకాడమీ వంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లకు ఉచిత ఆన్‌లైన్ యాక్సెస్, కెరీర్ కౌన్సెలింగ్, బాలికలకు హాస్టల్ సౌకర్యం, మీడియా , ఎంటర్‌టైన్‌మెంట్ , ఆపెరల్ , ఫ్యాషన్ డిజైనింగ్ రంగాలలో వృత్తి విద్యా కోర్సులు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, పని వేళల తర్వాత వివిధ సహ పాఠ్య కార్యకలాపాలలో పాల్గొనే అవకాశాలు ఉంటాయన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ అనిత విద్యార్థులను కోరారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్‌బియ్యం పట్టివేత





**డోర్నకల్ /మరిపెడ మే 15(నినాదం):** మరిపెడ నుండే ఖమ్మం వరంగల్ సూర్యాపేట మహబూబాద్ జిల్లాలకు పోవే దారి కలిగి ఉండడంతో అక్రమ వ్యాపారం దర్జాగా సాగుతుంది.మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఊరికి చివరగా ఉండటంతో అక్రమ వ్యాపారం చేయడానికి సరైన ప్రదేశాన్ని ఎంచుకున్నారు.సీరియల్ నెంబర్ 13, కంచుకట్ల నాగమణి ఇంటిని అద్దెకు తీసుకొని రేషన్ బియ్యాన్ని నిల్వ చేసుకున్నారు. రెవెన్యూ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు ఆ ప్రదేశాన్ని తనిఖీ చేయగా ఆ ఇంట్లో అక్రమంగా 230 బస్తాల వరకు నిలువ చేసి ఉంచిన రేషన్ ని ఆర్ ఐ శరత్ చంద్ర, రెవెన్యూ సిబ్బందితో కలిసి పట్టుకొని సీజ్ చేశారు.అక్రమంగా నిల్వ చేసి ఉంచిన రేషన్ బియ్యాన్ని ట్రాక్టర్ ద్వారా గుండెపుడి గోదాం కు తరలించారు.అక్రమరేషన్ ఎవరిదో కనుక్కొని వారిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు.

## దేశ హితం కోసం ప్రధాని పని చేస్తున్నారు

### ఎంపీ రఘునందన్ రావు



**సిద్దిపేట ప్రతినిధి, మే 15(నినాదం):** దేశ హితం కోసం,జనహితం కోసం ప్రధాని మోడీ నిరంతరం పని చేస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు అన్నారు.శుక్రవారం సరస్వతి శిశు మందిర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్కృతి వేసవి శిక్షణ శిబిరం ముగింపు ఉత్సవాల్లో ఎంపీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.పెట్రోల్,డీజిల్ వినియోగాన్ని తగ్గించి,ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలని ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు ఎంపీ స్వయంగా ఎలక్ట్రిక్ కార్ డ్రైవ్ చేసుకుంటూ కార్యక్రమానికి వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.ప్రధాని మోడీ ఏది మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకించడం అలవాటుగా మారిందని మండిపడ్డారు.మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ,మనోహన్ సింగ్ బంగారం కొనద్దని చెప్పినప్పుడు లేవని నోర్లు ఇప్పుడు ప్రధాని మోడీ మాట్లాడితే ఎందుకు లేస్తున్నాయని ప్రశ్నించారు.దేశ హితం కోసం ప్రధాని ముందు చూపుతో ప్రజలను పొదుపు మాత్రం పాటించాలని చెప్పడం తప్పెలా అవుతుందని ప్రతిపక్షాలను ప్రశ్నించారు.ప్రధాని మాటలను సామాన్య ప్రజలు స్వాగతిస్తున్నారని చెప్పారు.ప్రధాని పిలుపుమేరకు తాను కూడా ఈ రోజు నుండి ఎలక్ట్రిక్ వాహనం వాడతానని చెప్పారు.సాధ్యమైనంతవరకు ఎలక్ట్రిక్ వాహనాలు సోలార్ కరెంటుపై దృష్టి పెట్టాలన్నారు.బంగ్లాలు ఉన్న ప్రతి ఒక్కరు సోలార్ పేట్లను అమర్చుకోవాలని పిలుపునిచ్చారు.సోలార్ పై భారత ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని ఉపయోగించుకోవాలని సూచించారు.రెండు మెగా వాట్ల సోలార్ ప్లేట్లు అమర్చుకుంటే రూ.78 వేల సబ్సిడీ లభిస్తుందన్నారు.బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్,బాసంగారి వెంకట్,తుంగ కనకయ్య,కాసానిగొట్టు సంతోష్ మీడియా సెల్ జిల్లా కన్వీనర్ గోనె మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలే విద్యాభివృద్ధికి పునాది

### ప్రిన్సిపాల్ డా. హదస రాణి



**కోదాడ, మే 15(నినాదం):** విద్యాభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర ఎనలేనిదని కెఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హదస రాణి అన్నారు. శుక్రవారం కళాశాల గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తక పఠనం విద్యార్థుల్లో జ్ఞానవృద్ధికి దోహదపడుతుందని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ చందా అప్పారావు మాట్లాడుతూ గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలను అధ్యయనం చేయడం ద్వారా విద్యార్థులు సమాజాభివృద్ధికి తోడ్పడేలా మారాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పీజీ లైబ్రరీ సైన్స్ సీట్లు సాధించిన విద్యార్థులు, నిత్య గ్రంథాలయ పాఠకులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోదాడలో కలకలం..

### యువకుడి దారుణ హత్య



**కోదాడ,మే 15(నినాదం):** కోదాడ మండలం గణపవరం శివారులో యువకుడి మృతదేహం లభ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతుడిని బల్గూరి గణేష్‌గా పోలీసులు గుర్తించారు. బెంగుళూరులో హోటల్ మేనేజ్‌మెంట్ చదువుతున్న గణేష్ ఇటీవల స్వగ్రామానికి వచ్చి మూడు రోజులుగా కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శుక్రవారం గణపవరం గ్రామ శివారులోని మామిడి తోటలో మృతదేహం గుర్తించడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హత్యకు గల కారణాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## బక్రీద్ నేపథ్యంలో అక్రమ పశు రవాణాపై కఠినచర్యలు

### శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక పోలీస్ బందోబస్తు పెబ్బేరు ఎస్ఐ హెచ్చరిక



**పెబ్బేరు, మే 15 (నినాదం):** రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా పెబ్బేరు పట్టణం మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా గోవులు, దూడలు తదితర పశువుల అక్రమ రవాణా, విక్రయాలు, కొనుగోళ్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పెబ్బేరు ఎస్ఐ వెంకటేష్ గౌడ్, తెలిపారు. తెలంగాణ గోవధ నిషేధం, పశు సంరక్షణ చట్టం 1977 ప్రకారం అనుమతి లేకుండా పశువులను తరలించడం, విక్రయించడం లేదా వధకు పాల్పడటం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ గోవుల అక్రమ రవాణా, వధ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశువులను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలించే వారు తప్పనిసరిగా సంబంధిత అనుమతి పత్రాలు వెంట కలిగి ఉండాలని సూచించారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రధాన రహదారులు, చెక్‌పోస్టుల వద్ద వాహన తనిఖీలు చేపట్టడంతో పాటు రాత్రి వేళల్లో గస్తీని మరింత కట్టుదిట్టం చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజలు శాంతి భద్రతలను పరిరక్షిస్తూ పరస్పర మత సామరస్యాన్ని పాటించాలని, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పెబ్బేరు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



**పెబ్బేరు మే 15 (నినాదం):** వనపర్తి జిల్లా పెబ్బేరు, మండలంలోని పాతపల్లి గ్రామ పరిధిలో ఉన్న చింతల చెరువు – కుంట ఆంజనేయస్వామి చెరువులో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండుతున్న ఎండల మధ్య శ్రమిస్తున్న కూలీలకు ఉపశమనం కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు బీసీ జిల్లా అధ్యక్షుడు జయంతి నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. గత 13 వారాలుగా ఉపాధి పనులు చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు పేస్లిప్‌లు అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నప్పటికీ కూలీల వేతనాలు మాత్రం పెరగకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం అందిస్తున్న రూ.300 కూలీతో కుటుంబ పోషణ భారంగా మారిందని వాపోయారు. ప్రతి కుటుంబానికి కేటాయిస్తున్న 100 రోజుల పని దినాలు సరిపోవడం లేదని, తీవ్ర ఎండల్లో శారీరకంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ పనులు చేయాల్సి వస్తోందని కూలీలు పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజుకు కనీసం రూ.600 వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు అవపురం కళ్యాణి, అంజనేయులు, వెలగొండ సంధ్య, గ్రామ యువకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా తెలంగాణ రూపు దిద్దుకుంటోంది

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు రావాలి : మంత్రి దామోదర్ రాజనర్సింహ

కెజేఎస్ ఇండియా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ IIకు శంకుస్థాపనచేసిన మంత్రులు







**సంగారెడ్డి బ్యూరో, మే15 (నినాదం):** రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తో కలిసి సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తోగారపల్లి గ్రామ శివారులో కే జేఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్II కు శుక్రవారం శంకు స్థాపన చేశారు. రూ.650 కోట్ల పెట్టుబడి తో 44 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం చేపడుతున్న ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 1500 మందికి, పరోక్షంగా సుమారు 5 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో భారీ స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌లు ఏర్పాటుకానున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగం 9 ట్రిలియన్ డాలర్ల మార్కెట్‌గా ఎదగనున్న నేపథ్యంలో తెలంగాణ కూడా ఈ రంగంలో ప్రత్యేక గుర్తింపు సాధించే దిశగా అడుగులు వేస్తోందన్నారు. జహీరాబాద్ ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకొని నిమ్జ్ (ఎన్ ఐ ఎం జెడ్) ను అతిపెద్ద పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం అంతర్జాతీయ పారిశ్రామిక కారిడార్‌గా రూపుదిద్దు కుంటుందని పేర్కొన్నారు. 65 శాతం పైగా యువత నైపుణ్యాలను వినియోగించుకొని తెలంగాణను మరింత శక్తివంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతాలను గుర్తించి విలువ ఆధారిత పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు.తెలంగాణ దేశంలో అత్యధిక వరి ధాన్యం ఉత్పత్తి చేసే రాష్ట్రంగా నిలిచిందని, పాలు, పండ్లు, కూరగాయలు, పసుపు వంటి ఉత్పత్తులలో కూడా రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. ఈ ఉత్పత్తులకు విలువను పెంచే ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటవడం రైతులకు, యువతకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పటాన్‌చెరు గుర్తింపు పొందిందన్నారు. అదే తరహాలో వెనుకబడిన ప్రాంతాల్లో కూడా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. జిల్లాలో ఇంత పెద్ద స్థాయిలో పరిశ్రమ ఏర్పాటు చేస్తున్న కే జేఎస్ ఇండియా యాజమాన్యాన్ని మంత్రి అభినందించారు. పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని పేర్కొన్నారు. మెదక్ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి స్వర్గీయ ఇందిరా గాంధీ ఎంపీగా ఉన్న సమయంలో ఏర్పడిన పారిశ్రామిక ప్రోత్సాహక చర్యలే కారణమన్నారు. సంగారెడ్డి జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందేందుకు ఇంకా అనేక ప్రాంతాల్లో పరిశ్రమలు స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరారు. యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, సురేష్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, టి జి ఐ ఐ సి చైర్మన్లు నిర్మల జగ్గారెడ్డి, గిరిధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్, టీజీఐఐసి ఎండి శశాంక్ , మాజీ శాసనసభ్యులు జయప్రకాశ్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కంపెనీ చైర్మన్ గిరీష్ జైన్,ఎండి సి.పి. రాంకా , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి మరో అడుగు

మహిళా భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**ఎల్‌బినగర్, మే15 (నినాదం):** మహిళల అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో నూత నంగా నిర్మించిన మహిళా భవనాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక, సామాజిక పరంగా మరింత బలాన్ని చేకూర్చేం దుకు గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని తెలిపారు. మహిళా భవనం ద్వారా స్థానిక మహిళలకు సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, వివిధ సేవలు అందుబాటులోకి వస్తాయని ఆమె పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రస్తుత ప్రభుత్వం తగిన చొరవ చూపడం లేదని విమర్శించారు. పేదలు, కార్మికులు, మహిళలు, యువత కోసం ప్రత్యేక పథకాలు అమలు కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రజలకు న్యాయం జరిగేలా మంచి పాలన అందించడమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యమని కానీ ఇప్పుడున్న ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని తప్పుడు వాగ్దానాలతో కాలం వెళ్ళబుచుతున్నారని ఆమె పేర్కొన్నారు. అలాగే రోడ్ల విస్తరణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి గతంలో పలు చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు. మొదట్లో కొన్ని అభివృద్ధి పనులు ప్రజలకు అర్థం కాలేదని, కానీ తరువాత వాటి ప్రయోజనాలు స్పష్టంగా కనిపించాయని అన్నారు. చిన్న రోడ్లను విస్తరించడం ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని భావించామని, అయితే కొన్ని ప్రాంతాల్లో ఇంకా ట్రాఫిక్ జామ్ సమస్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఏది ఏమైనా ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్ని అమలుపరిచే అంతవరకు ప్రజల పక్షాన పోరాడుతామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం యువజన విభాగం మాజీ అధ్యక్షులు లోకసాని కొండల్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, మాజీ అధ్యక్షులు ఇంటూరి అంకిరెడ్డి, ఆర్కల కామేష్ రెడ్డి, ప్రత్యూష్, శ్రీనివాస్ గౌడ్, భాగ్యలక్ష్మీ, పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మునిసిపాలనలో అవినీతి జరిగితే సహించేది లేదు

మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ శిరీష నవీన్



**మిర్యాలగూడ మే 15 (నినాదం):** తాము అధికారంలోకి వచ్చి నాలుగు నెలల కాలం మాత్రమేనని గతంలో జరిగిన అవినీతి అక్రమాలకు మాకు ఎలాంటి సంబంధం లేదని మునిసిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ అన్నారు. శుక్రవారం స్థానిక మునిసిపల్ కార్యాలయం చైర్మన్ ఛాంబర్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ హయాంలో జరిగితే సహించేది లేదన్నారు. అవన్నీ గత ప్రభుత్వ కాలంలో, గత మునిసిపల్ పాలక వర్గంలో జరిగిన పనులని ఇటీవల జరిగిన ఏసీబీ దాడుల్లో సైతం వెలుగు చూసినా అంశాలన్నీ ఆ కాలానికి సంబంధించినవేనని సుధా బాలకృష్ణ, శిరీష నవీన్ లు తెలిపారు. ఇటీవల జరిగిన ఏసీబీ దాడుల వలన ప్రజల్లో అనేక అపోహలు వచ్చాయని వాటిని పత్రికముఖంగా తొలగించి తమ పాలనా బద్ధమైన అంశాలను, వాస్తవాలను తెలియజేయడం తమ బాధ్యత అన్నారు. ఇటీవల మున్సిపాలిటీలో అక్రమాలు అవినీతి అంటూ వరుస కథనాలు వస్తున్నాయని వాటితో తమకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. కొన్ని పనులు నేరుగా పర్యవేక్షిస్తున్న, ఆ పనుల నిధులన్నీ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన నిధులని వారు తెలిపారు. తమ పరిధిలో లేని అంశాల పట్ల తాము మాట్లాడలేమని ప్రజలు ఎలాంటి అపోహలు నమ్మవద్దని నిజాయితీతో అవినీతికి ఆస్కారమివ్వకుండా మిర్యాలగూడ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని తెలిపారు. డంపింగ్ యార్డు నేరుగా మునిసిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ యే సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నారని ఎలాంటి అవకతవకలు జరిగే అవకాశం లేదన్నారు. భవిష్యత్తులో కూడ పట్టణ అభివృద్ధికి అనేక పథకాలు రూపొందించామని వారన్నారు.

# ఫలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి



సంజయ్ విజ్ఞప్తికి కేంద్రం సానుకూల స్పందన

అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ.895 కోట్ల మూడు ప్రాజెక్టులకు సూత్రప్రాయ ఆమోదం

నేడు కరీంనగర్‌కు రానున్న కేంద్ర అధికారుల బృందం

**కరీంనగర్, మే 15(నినాదం) :** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరో భారీ ముందడుగు వేసింది. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) పథకం కింద రూ.895 కోట్ల విలువైన మూడు కీలక ప్రాజెక్టులకు కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూత్రప్రాయ ఆమోదం తెలిపింది.ఈ ప్రతిపాదనల్లో పట్టణ రవాణా అభివృద్ధికి రూ.700 కోట్లతో నమూనా రహదారులు, జంక్షన్లు, ఆకాశ మార్గాలు, పాదచారుల వంతెనలు, మోటారు రహిత రవాణా సదుపాయాల అభివృద్ధి చేపట్టనున్నారు. వరద నివారణ చర్యలు, వర్షపు నీటి కాలువల నిర్మాణం మరియు పునరుద్ధరణకు రూ.130 కోట్లు కేటాయించగా, సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ కోసం రూ.65 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్టులపై ఇటీవల ఢిల్లీలో సమావేశమైన కేంద్ర ఉన్నతస్థాయి కమిటీ చర్చించి ఆమోదం తెలిపింది. కమిటీ సూచనల మేరకు కేంద్ర అధికారుల బృందం శనివారం కరీంనగర్‌కు వచ్చి ప్రతిపాదిత పనులను పరిశీలించనుంది. స్థానిక, రాష్ట్ర అధికారులతో సమావేశమై ప్రాజెక్టుల అమలుపై చర్చించనుంది. యూసీఎఫ్ పథకంలో కరీంనగర్‌ను చేర్చడంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్లను కలిసి కరీంనగర్ అభివృద్ధికి ప్రత్యేక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలి

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, మే15 (నినాదం) :** ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాధితులు అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అప్పుల పాలు కావద్దన్నారు. ప్రభుత్వపరంగా అనేక ఆసుపత్రులు ఉత్తమ చికిత్సలు అందజేస్తున్నాయన్నారు. జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ లో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సరైన చికిత్స అందుకుంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బీబీనగర్ లో ఏర్పాటు చేసిన ఎయిమ్స్ లో అత్యాధునిక చికిత్సలను అందజేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే నిమ్స్ లోనూ చికిత్స కోసం ఎల్వోసీ అవసరమైతే తమ వద్ద కు రావాలన్నారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కుల బిల్లులను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాధితులు దరఖాస్తు చేసుకున్న వాటిలో వారు 60 శాతం పైగా ఇవ్వాలని కోరారు. అనంతరం మొత్తం 97 మంది లబ్ధిదారులకు రూ.21,43,000 విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ ప్రమోద్, కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, మల్లేష్ యాదవ్, మఠం పవన్, ఎర్రం సుధీర్, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, బంటు ప్రీతి ప్రవీణ్, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

N NADAM CINEMA

# పెద్ది ప్రమోషన్లలో కొత్త ఎమోషన్

బుచ్చిబాబును లాంగ్ డ్రైవ్ తీసుకెళ్లిన రామ్‌చరణ్



రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో, చిత్ర యూనిట్ ప్రమోషన్ల స్పీడ్ పెంచింది. సినిమాపై హైప్ క్రియేట్ చేసేందుకు సరికొత్తగా ప్లాన్ చేస్తోంది. తాజాగా హీరో రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు ప్రచారంలో భాగంగా ఒక ప్రత్యేకమైన ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అయితే ఇది మామూలు ఇంటర్వ్యూలా కాకుండా, రామ్ చరణ్ స్వయంగా కారు డ్రైవ్ చేస్తూ బుచ్చిబాబును ఒక షికారుకి తీసుకెళ్లారు. ప్రయాణంలోనే వీరిద్దరూ సినిమా ముచ్చట్లను పంచుకున్నారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ.. సినిమా పనులతో ఇంత బిజీగా ఉన్నప్పటికీ, నన్ను ఇలా లాంగ్ డ్రైవ్‌కు తీసుకువచ్చినందుకు థాంక్యూ చరణ్ సార్ అంటూ తన ఆనందాన్ని పంచుకున్నారు. దానికి చరణ్ స్పందిస్తూ.. 'అదంతా సరే కానీ, మన 'పెద్ది' సినిమా ఎప్పుడు వస్తుందో ప్రేక్షకులకు కచ్చితంగా చెప్పు' అని నవ్వుతూ అడిగారు. దీంతో వీరిద్దరూ కలిసి జూన్ 4న 'పెద్ది' సినిమా థియేటర్లలోకి వస్తోందని అధికారికంగా ప్రకటించారు. భారీ అంచనాలతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులందరూ థియేటర్లలో చూసి ఎంజాయ్ చేయాలని రామ్ చరణ్, బుచ్చిబాబు కోరారు

## ఎట్టకేలకు థియేటర్లలోకి కురుప్పు




తమిళ స్టార్ హీరో సూర్య నటించిన భారీ చిత్రం 'కరుప్పు' విడుదలకు ఎట్టకేలకు అడ్డంకులు తొలగాయి. గత కొన్ని రోజులుగా ఈ సినిమా విడుదలపై నెలకొన్న అనిశ్చితి అభిమానులను, నిర్మాతలను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. అయితే అన్ని సమస్యలు సద్దుమణగడంతో సినిమా ప్రపంచవ్యాప్తంగా మే 15, శుక్రవారం థియేటర్లలో సందడి చేసింది. తెలుగులో ఈ సినిమా 'వీరభద్రుడు' పేరుతో విడుదల అవుతోంది. సినిమా విడుదల సందర్భంగా సూర్య అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డియర్ ఆల్.. మాతో ఉన్నందుకు ధన్యవాదాలు. ఈరోజు నుంచి 'కరుప్పు', 'వీరభద్రుడు' థియేటర్లలో విడుదల అవుతున్నాయి' అంటూ ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ సందేశం అభిమానుల్లో ఆనందాన్ని నింపుతోంది. మొదట ఈ చిత్రాన్ని మే 14న విడుదల చేయాలని భావించినప్పటికీ, చివరి నిమిషంలో కొన్ని కారణాలతో విడుదల వాయిదా పడింది. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ప్రేక్షకులకు క్షమాపణలు తెలిపింది. కొన్ని ప్రయాణాలు కాలాన్ని మాత్రమే కాదు.. మనసును కూడా పరీక్షిస్తాయి. సినిమా కోసం ఎదురుచూసిన ప్రతి ఒక్కరికీ మేము క్షమాపణలు చెబుతున్నాం. విడుదలలో జరిగిన ఆలస్యం మమ్మల్ని కూడా బాధించింది. అయినప్పటికీ మాపై మీరు చూపించిన నమ్మకం, ప్రేమ మాకు ఎంతో బలం ఇచ్చాయి అంటూ నిర్మాణ సంస్థ భావోద్వేగ ప్రకటన విడుదల చేసింది. అలాగే 'కరుప్పు' కేవలం తమ సినిమా మాత్రమే కాదని, ప్రేక్షకులందరి కథ అని పేర్కొంది. ఎన్నో కష్టాలు, నిద్రలేని రాత్రుల తర్వాత ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని తెలిపింది. తమిళనాడు, తెలుగు రాష్ట్రాల్లో విడుదల ఆగిపోయిన సమయంలో ముంబై, పుణెలోని కొన్ని థియేటర్లలో సినిమా ప్రదర్శన జరిగినట్లు సమాచారం రావడంతో నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో సినిమా పైరసీకి గురయ్యే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. సూర్య సరసన త్రిష హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రానికి ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించారు.

# కిల్లింగ్ పోజులతో మైండ్ బ్లాక్ చేస్తున్న అమలా పాల్



మోస్ట్ బ్యూటిఫుల్ నటి అమలాపాల్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈమె ప్రేమ ఖైదీ చిత్రంతో తెలుగులో మంచి గుర్తింపును సంపాదించుకుంది. ఆ తర్వాత ఈ నటికి టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన అవకాశాలు దక్కాయి. అందులో భాగంగా అల్లు అర్జున్ హీరోగా రూపొందిన ఇద్దరమ్మా యిలతో, అలాగే రామ్ చరణ్‌తో కలిసి నాయక్ చిత్రంలో నటించింది. ఈ మధ్యకాలంలో ఈమె సినిమాల సంఖ్యను చాలా వరకు తగ్గించింది. సినిమాల్లో తన అందాలతో ప్రేక్షకులను ఎన్నో సందర్భాల్లో ఆకట్టుకున్న అమలా సోషల్ మీడియాలో కూడా అప్పుడప్పుడు తన హాట్ అందాలతో ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తూ ఉంటుంది. తాజాగా అమలాపాల్‌కు సంబంధించిన కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నా యి. అందులో ఈ బ్యూటీ అల్ట్రా స్టైలిష్ లుక్ ఉన్న స్కై బ్లూ కలర్ డ్రెస్ ధరించి తన ఎద, నడుము అందాలు హైలెట్ అయ్యేలా స్టిల్స్ ఇచ్చింది. ఇందులో ఈమె పెద్ద ఇయర్ రింగ్స్ పెట్టుకుని, మెడలో గుండ్లతో కూడిన హారాన్ని ధరించింది. ఈ అవుట్‌ఫిట్‌లో ఈమె ఇచ్చిన స్టిల్స్ ఆకర్షణీ యంగా ఉండడంతో పెద్ద ఎత్తున వీటికి లైక్స్, కామెంట్స్ వెల్లువెత్తు తున్నాయి. ఎక్కువ శాతం మంది లవ్, ఫైర్ సింబల్ ఎమోజీలను కామెంట్లుగా పెడుతున్నారు.

# మెగాఫోన్ పట్టిన రామ్ పోతినేని




టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన అభిమానులకు అదిరిపోయే బర్త్ డే సర్ప్రైజ్ ఇచ్చారు. ఇన్నాళ్లూ తన నటనతో, డ్యాన్స్‌తో వెండితెరపై మ్యాజిక్ చేసిన రామ్, ఇప్పుడు సరికొత్త అవతారంలోకి మారబోతున్నారు. తన 23వ చిత్రం ద్వారా రామ్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. ఈ వార్త ఇప్పుడు ఫిల్మ్ నగర్ వర్గాల్లో సంచలనంగా మారింది. ఎవరూ ఊహించని విధంగా ఒక ఉత్కంఠభరితమైన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌తో రామ్ తన దర్శకత్వ ప్రయాణాన్ని ప్రారంభించ బోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'వీర' అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ అత్యంత ఆసక్తికరంగా ఉంది. 'ది స్టోరీ ఆఫ్ ఏ లోన్ వోల్ఫ్' అనే ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ పోస్టర్ చూస్తుంటే, రామ్ ఒక ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారని స్పష్టమవుతోంది. ఈ సినిమా కోసం రామ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన సొంత నిర్మాణ సంస్థ అయిన 'స్రవంతి మూవీస్' ఉండగానే, ప్రత్యేకంగా 'రాపో సినిమాటిక్స్' అనే కొత్త ప్రొడక్షన్ హౌస్‌ను ప్రారంభించారు. తన కలల ప్రాజెక్ట్‌ను రామ్ సోదరుడు కృష్ణ పోతినేని ఈ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకం గా నిర్మించనున్నారు.

## పల్లెటూరి ప్రేమకథ

# దూరదర్శిని



ప్రస్తుత కాలంలో సినిమా విజయాన్ని బడ్జెట్ నిర్ణయించ డం లేదు, కేవలం కంటెంట్ మాత్రమే శాసిస్తోంది. బలమైన కథాంశంతో వస్తున్న చిన్న చిత్రాలు కూడా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తూ సంచలనం సృష్టిస్తు న్నాయి. సరిగ్గా అదే బాటలో, కేవలం కథనే నమ్ముకుని ఈ వారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'దూరదర్శిని'. టైటిల్‌తోనే సగటు ప్రేక్షకుడిలో పాత జ్ఞాపకాలను తట్టిలేపిన ఈ సినిమా, థియేటర్లలో సందడి చేస్తోంది. చిత్ర కథ మట్టపర్రు అనే పచ్చని పల్లెటూరి చుట్టూ తిరుగుతుంది. ఊరిలో కుల రాజకీయాలు, అంతరాలు ఉన్నప్పటికీ.. హరి (సువీక్షిత్), వాణి (గీతికా రతన్) చిన్నప్పటి నుండి ఒకరినొకరు ఇష్టపడతారు. ప్రతి శుక్రవారం దూరదర్శినిలో వచ్చే చిత్రలహరిని చూడటానికి వెళ్లే క్రమంలో వీరి మధ్య ప్రేమ చిగురిస్తుంది. అయితే, ఊరిలో పలుకుబడి ఉన్న వ్యక్తి, వాణి అన్నయ్య అయిన పరశురామ్‌తో హరికి గొడవ జరగడంతో వీరి ప్రేమాయణం మలుపు తిరుగుతుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at RAHNUMA-E-DECCAN PRESS, H.No.12-2-837/A/3, Asifnagar, Hyderabad., Telangana-500028 Published at Plot S11,
3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL/2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL: +91 8333068787